ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

★★★ Telephone: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నం. 712, విజయవాడ-10

సంపుటి 13 : : సంచిక 228 | విజయవాడ, ఫిబ్రవరి 26, 1973 సోమవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు మచ్చట్లు
కారవెల్లి సాల్టు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro ఆంప్రో వారి చిట్టీచిట్టీ
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39.

122862

సమ్మె కొనసాగించడానికే ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ నిర్ణయం

లక్ష్యం సిద్ధించేవరకు పనులలో చేరబోమని విస్పష్టప్రకటన

ఢిల్లీతో రాష్ట్ర నాయకులు చర్చలు జరపడం సముచితమని అభిప్రాయం

గుంటూరు, ఫిబ్రవరి 25—

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో భాగంగా సమ్మె చేస్తున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్లు సమ్మె విరమించి పనులలో చేరనున్నట్టు కొంతమంది స్వార్థపరుల చేస్తున్న ప్రచారం కేవలం నిరాధారమని, లక్ష్యాన్ని సాధించే వరకు సమ్మె విరమణ జరగబోదని ఆంధ్ర సివిల్ అసిస్టెంటు సర్జన్ల సంఘం కార్యదర్శి డాక్టరి పెద్దర్ల మధుసూదనరావు నేడొక ప్రకటనలో స్పష్టం చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"గత నాలుగు నెలలుగా ఆంధ్రలో జరుగుతున్న ప్రజా ఉద్యమంలో భాగంగా ఆంధ్ర సివిల్ అసిస్టెంటు సర్జన్లు డిసెంబర్ 11వ తేదీ నుంచి సమ్మెచేస్తూ ఉద్యమంలో పాల్గొంటున్న విషయం ప్రజలందరికీ విదితమే. సమ్మెలో పాల్గొని ఉద్యమ విజయానికి తోడ్పడితేనే గాకుండా అనేక పట్టణాలలో వైద్య సౌకర్యం కావలసిన దీన ప్రజల సహాయార్థం ఉచిత వైద్య కేంద్రాలను ప్రారంభించి నిర్వహిస్తున్న విషయం కూడా తెలియనివారుండరు.

ఇటీవల కొంతి రోజులుగా సివిల్ అసిస్టెంటు సర్జన్లు సమ్మె విరమించి పనులలో చేరుతున్నారని కొందరు స్వార్థపరులు చేస్తున్న ప్రచారం కేవలం నిరాధారం. సివిల్ అసిస్టెంటు సర్జను ఏ త్యాగమైనా చేయగలరు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారో అని నెరవేరే వరకు ఎట్టి పరిస్థితులలోను సమ్మె విరమించడం జరగదని అందరు గ్రహించవలసిందిగా మనవి చేస్తున్నాము. దాదాపు తెలియనివారు సృష్టించి ప్రచారంచేసే ఇట్టి అర్థరహితమైన వదంతులు ఎవరు నమ్మవలదని విజ్ఞప్తిచేస్తున్నాము.

"మార్చి రెండవతేదీ ఉదయం ఎదిగింటలకు ఆంధ్ర సివిల్ అసిస్టెంట్లు, సర్జన్ల జనరల్ కౌన్సిల్ సమావేశం నెల్లూరులో ఉచిత వైద్య అవరణంలో జరుగుతుంది. ఆ సమావేశంలో సమ్మె తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుంది. ఆంధ్రలోని 12 జిల్లాల యూనిట్లనుంచి ఒకొక్క ప్రతినిధి చొప్పున ఈ సమావేశానికి హాజరుకావలెనని కోరుతున్నాము."

కేంద్రంలో నాయకుల చర్చలపట్ల హర్షం

"కేంద్ర నాయకులకు, ఆంధ్రోద్యమ నాయకులకు మధ్య సంభాషణలు ప్రారంభమైనందుకు హర్షిస్తూ అతి త్వరలో మరింత ఫలవంతమైన చర్చలు జరుగవలెనని. ఇరు పక్షాలవారు పరస్పరం సహకారహానతో చర్చలు కొనసాగించి సత్వర సమస్యా పరిష్కారానికి తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

విజయవాడలో బ్రహ్మాండమైన ఊరేగింపు

విద్యార్థి కార్యాచరణసంఘంవారి ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 25— ఎండమాడుతున్నా, తీవ్రంగా వేడిగాల్పు వీస్తున్నా లెక్కచేయరని రీతితో వేలాదిమంది విద్యార్థులు, యువకులు, యువతులు, మహిళలు, బాలురు, బాలికలు, ఆబాలగోపాలం నడుముకట్టగిన మొదటివరకు వాళ్లని వేడి మధ్యాహ్నం మూడు గంటలకు ఊరేగింపు ప్రారంభమైంది.

విద్యార్థి కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన ప్రారంభమైన ఈ ఊరేగింపులో దాదాపు 44 సంస్థలవారు కలసి, దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో రోడ్డాక్రమంగా కదిలి వెళ్ళారు.

"రక్తంచిందిస్తాం! రాష్ట్రం సాధిస్తాం" "ఖాళీ అవుతుంది ప్రత్యేక రాష్ట్రం" "మృతులకు జోహార్లు" "పి. ఆర్. పి. గో బ్యాక్" "అణచలేరు అణచలేరు ఆంధ్రుల ఉద్యమాన్ని" మొదలైన నినాదాలతో ఆకాశమంతా, అదే నినాదాలను ప్రతిధ్వనింపచేసుకుంటూ దాదాపు మైలు పొడవు ఊరేగింపు కదిలింది.

ఊరేగింపు అగ్రభాగాన మహిళలు, ఆ పిదప విద్యార్థులు. వారి వెనుక వివిధ రంగాలకు చెందిన కార్యకర్తలు. ప్రజలు భారుమతీ వలిపెడుతుంటే కొన్ని లక్షల మంది ఊరేగింపును తిలకిస్తూ రోడ్డుకు ఇరువైపులా బారులుతీరి నిలిచారు. మేడలపై నుంచి పెక్కుమంది పూలవర్షం కురిపించారు.

తీవ్రమైన ఎండ మాడుస్తున్నా లెక్కచేయక ఊరేగింపు ప్రారంభం అయ్యే పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌కు 12 గంటల నుంచే ప్రజలు రావడం ప్రారంభించారు.

ఆంధ్రోద్యమం ఇటీవల కొంత చల్లబడినది, ప్రజలు బద్దుడి పోయారని మొదలైన అపవాదులకు జవాబు అన్నట్టు నేటి ఊరేగింపు చాలా హుందాగా ఉన్నత స్థాయిలో కొనసాగింది.

పట్టణంలో వి పిక్కు వర్ధార్లు. పింఛీ మోదులు. కన్నడ ప్రముఖులుకూడా ఊరేగింపును అనుసరించారు.

పి. డబ్ల్యు. డి. మైదానంలో సిందీ సంఘంవారు పెద్దకు పీఠాలను పెట్టి, అయిన్నుకలిసిన మంచినీటిని కొన్ని వందల గ్లాసులతో ప్రదర్శకులకు సరఫరా చేశారు.

విద్యార్థి కార్యాచరణ సంఘంవారినాయకత్వాన జరిగిన ఈ పూరేగింపులో ఇంకా ఈ కింది సంస్థలువారుకూడా పాల్గొని పూరేగింపుకు విండుదనాన్ని చేకూర్చారు.

కృష్ణలంక మహిళాసమితి, కృష్ణలంక యువజన సమాజ్య. ఆంధ్ర మునిసిపల్ టీచర్స్ యూనియన్, విజయవాడ సిటీలాలా, పోస్టు గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్ కాలేజి ఐక్య కార్యాచరణసమితి. ఎస్. ఆర్ ఆర్. సి. వి ఆర్. కాలేజి విద్యార్థి సంఘం. వన్నెపు కృష్ణా ఎస్. జి. ఓ. ల సంఘం. విజయవాడ ఎస్. జి. ఓ. ల సంఘం. నేతాజి ఫ్రెండ్స్ సొసైటీ, గుణంల కాకాని బ్రిగేడ్ ఆంధ్ర రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఎంప్లాయీస్ యూనియన్. పి అండ్ ఎం. డివిజన్ బ్రాంచి. అలంకార్ థియేటర్ దాలసేన. పెనమలూరు ఐక్య కార్యాచరణ సమితి మహిళా విభాగం. ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థి సంఘం. ఆత్కూరు విద్యార్థి యువజన సంఘం. కాకాని బ్రిగేడ్. కస్తూరిదాయిసేట. రెడ్ బ్రిగేడ్. సీతారామపురం శాంతిసేన విద్యార్థి యువజన సమాజ్య. దాలసంఘం. ఉప్పుకాకాచాక్ ఫ్రెండ్స్ కల్చరల్ యూనిట్. దాసుకీ దాలసమాజ్. గవర్నరుపేట కాలి.

సారా త్రాగి 55 మంది దుర్మరణం

సూర్యాపేట దుర్ఘటనలో మరికొన్ని వందలమందికి అస్వస్థత: మృతుల సంఖ్య పెరగవచ్చునని భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 25—

నల్గొండ జిల్లా సూర్యాపేట, దాని పరిసర గ్రామాలలో ప్రభుత్వ సారా దుకాణాలలో సారా త్రాగినందువల్ల నేటి ఉదయం వరకు 55 మందికి పైగా మరణించారు.

సూర్యాపేట పట్టణంలోను, ఆ పరిసర గ్రామాలకు ఒక దోకు వ్యాపారి ఈ సారా సరఫరా చేశాడు.

సూర్యాపేట పట్టణంమీదుగా వెళ్ళే లారీ డ్రైవర్లు కూడా ఈ సారా త్రాగారని, వారు పట్టణం వెలుపల మరణించి వుంటారని ప్రచారంచేయబడుతున్నది.

సారా త్రాగిన అరు, ఎనిమిది గంటల తర్వాత వారిని ఆస్పత్రికి తీసుకొనిరావడం జరిగింది. ఆస్పత్రిలో చేరిన కొద్దిసేపట్లోనే పలువురు మరణించారని మెడికల్ ఆఫీసర్ చెప్పారు.

శవపరీక్షలు జరుగుతున్నాయని, కెమికల్ ఎగ్జామినర్ నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని ఆస్పత్రి అధికారులు చెప్పారు.

దాదాపు 500 మందిని సూర్యాపేట ఆస్పత్రికి తీసుకువచ్చారు. వీరిలో 85 మందిని ఆస్పత్రిలో చికిత్సకోసం చేర్చగా, మిగిలిన వారిని పరీక్షచేసిన తరువాత పంపివేశారు.

మందులతో సహా డాక్టర్ల బృందాలు రాజధాని నుంచి, ఇతర సమీప పట్టణాల నుంచి సూర్యాపేటకు వెళ్ళాయి.

పొరుగునవున్న కృష్ణా, గుంటూరు, వరంగల్లు, ఖమ్మం జిల్లా అధికారులను అప్రమత్తతతో వుండవలసిందని హెచ్చరించారు.

ఈ విషాద సంఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఉత్తరువులు జారీచేశారు. నల్గొండ అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ ఈ విచారణ జరుపుతారు.

సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో 34 మంది మరణించగా, 20 మంది ప్రయివేట్ నర్సింగ్‌హోమ్స్‌లో మరణించారు.

సూర్యాపేట పట్టణంలోకాకుండా చుట్టు ప్రక్కల గ్రామాలలో మృతులగురించి వార్తలు ఇంకా అందలేదు మృతులసంఖ్య చాలా ఎక్కువగా వుండవచ్చునని అనుకుంటున్నారు.

దీర్ఘకాలంగా సాగుతున్న జాడ్యం

కెమికల్, పార్మాస్యూటికల్ కంపెనీలకు అందించే ఆల్కహాల్ కోటాలో చాలా భాగం కాపుసారా బట్టీలకు మరలుతూ కాబిన్ అసిస్టెంట్ స్టేషన్‌మాస్టరును సారా పుండడం చాల కాలం సాగుతున్న జాడ్యం కడచిన సంవత్సరమే హైదరాబాద్ నగరంలో ఇట్ట బట్టీ కేంద్రాలు పెక్కింటిని పట్టుకోవడి . పరకను స్వాధీనపరచుకోవడం జరిగింది.

వారంరోజులక్రితం కూడా ఇట్టి ప్రయత్నం జరిగింది. నగరంలో ధూళిపేట

(మిగతా 8వ పేజీలో)

ఉన్నత విద్యాస్థాయి పెంపుదల

కేంద్రమంత్రి శ్రీ హసన్ వివరణ

కండీషర్, ఫిబ్రవరి 25— ఉన్నత విద్య ప్రజావసరాలకు తగ్గించడంతో పాటు ఉన్నతమైన పేదాసంపత్తిని పెంపొందింపజేసే విధంగా వుండడానికి మూడు అంశాల కార్యక్రమాన్ని కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు సూచించారు.

వండాషిన్ యూనివర్సిటీ 25వ స్థాపన కోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ యూనివర్సిటీ విద్యకు గల సాంఘిక బాధ్యతల గురించి చెప్పారు.

పెద్దలదిజం, ప్రజాస్వామ్యం ఎల్లవేళ అభిమానం, సోషలిజంను నాశనంచేయడానికి కట్టుబడి వుండాలన్న అవగాహన విద్యార్థులలో కలిగించడంలో నే యూనివర్సిటీ విద్య సార్థకం విమర్శన అవుతుందని అన్నారు.

ఐదు జిల్లాలలో సైన్యం ఉపసంహరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25—

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలనుంచి తక్షణం సైన్యాన్ని ఉపసంహరించాలని ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

గవర్నరు సలహాదారు శ్రీ శరీన్ ఈరోజు ఎయిర్ ఫోర్సు విమానంలో బ్రిగేడియర్ బాలచంద్రన్‌తో కలసి కడప వెళ్ళారు. అక్కడ జిల్లాకలెక్టర్లతో ఉన్నతాధికార సమావేశం జరిపారు.

తరువాత నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, గుంటూరు జిల్లాల నుంచి సైన్యాన్ని తక్షణం ఉపసంహరించాలని నిర్ణయించారు.

శ్రీ శరీన్ నేటి సాయంత్రం హైదరాబాద్ తిరిగి వచ్చారు.

బెలూరు, ఫిబ్రవరి 25— తమిళనాడులో విద్యుత్ కొరత ఎర్పడినదానికి కేంద్ర ప్రభుత్వానికి బాధ్యత ఏమీలేదని కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం బహిరంగసభలో స్పష్టం చేశారు.

"రాష్ట్రవ్యాప్తంగా సమైక్యతా సమ్మేళనలు"

ప్రతీపశక్తులను ఎదుర్కొనేందుకు జరపాలని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25— సమగ్ర మైన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు ప్రజల సామాజిక, ఆర్థికాభివృద్ధికి చేటికి మూటికి అంకురం కల్పిస్తూ ప్రస్తుతమవుతున్న ప్రస్తుత పరిణామాలవల్ల ఆందోళన వ్యక్తంచేయో జనసమాజాల కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనం ఇక్కడి నేటి సాయంత్రం షిడ్నీ తీర్మానం ఆమోదించింది.

ఈ సమావేశంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ ఎం.పి లు, శాసనసభ, శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రులు అనేకమంది పాల్గొన్నారు.

నేటి ప్రత్యేక పరిస్థితులలో అఖిలభారత కాంగ్రెస్‌వార్టీ ముందుకువచ్చి, నడుంకట్టి, శాశ్వతంగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని తీర్మానలలో పేర్కొన్నారు.

సదస్సుకు మాజీమంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షత వహించారు.

కేంద్ర సహాయమంత్రి శ్రీ వెంకటస్వామి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, పార్లమెంటు సభ్యులు శ్రీ వి. వి. రాజు, వెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రభృతులు ప్రసంగించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇట్టి సమ్మేళనలు జరిపి, జరుగువర్గాల ప్రజల ప్రయోజనాలకు హాని కలిగించే వేర్పాటు ఆందోళనలను సమైక్యంగా ఎదుర్కొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

'గరీబీ హటావో'ను చేపట్టి, పేద రికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్న ప్రధాని ఇందిరా గాంధి విధానాలను ఎదుర్కొనేందుకు అభివృద్ధి నిరోధకశక్తులు ఈ ప్రత్యేక ఉద్యమాలను వినియోగించుకుంటున్నారని. ఈ ప్రయత్నాలను ప్రజలు కొనసాగించాలని నాయకులు కోర్కెపెట్టి ఎదుర్కొనాలని నాయకులు ఉద్బోధించారు.

ఎన్. జి. ఓలు సమ్మె విరమించి పనులలో చేరాలని. ప్రజాంత పరిస్థితి ఏర్పడాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా సమైక్యతా సమ్మేళనలు జరిపి, ప్రతీపశక్తులను ఎదుర్కొనడానికి సంసిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశం గాంధీ భవన్‌లో జరిగింది.

శ్రీ చెన్నారెడ్డి వైఖరిని నాయకులు బహిరంగా విమర్శించారు. సదస్సుకు సుమారు 2000 మంది హాజరైనారు.

"రాష్ట్ర విభజనకు తోడ్పడండి"

పార్లమెంటు సభ్యులకు శ్రీ అమృతరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేకప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— గాంధి మిలన్ వ్యవస్థాపకుడు, అఖిల ఆంధ్ర సేన నాయకుడు శ్రీ టి. అమృతరావు పంజేవయ్య బ్రిగేడ్ నాయకుడు శ్రీ నాందారయ్య నేడిక్కడ పలువురు పార్లమెంటు సభ్యులను, విదేశ రాయబారులందరినీ. హైకమిషనర్లను కలుసుకొని ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు చేయాలని కోర్కె వివరాలు తెలియజేస్తూ మెమొరాండాలు సమర్పించారు.

ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటుకు ప్రధానితో సహా కేంద్ర నాయకులు అంగీకరించేట్టు పనిచేయాలని ఆ మెమొరాండంలో కోరారు.

పెదఅవుటపల్లి వద్ద రైల్వే బ్రిడ్జి ప్రేల్చివేతకు యత్నం

తెనాలి స్టేషన్‌పై ఆందోళనకారుల దాడి: అనకాపల్లి వద్ద గుడ్స్ బండిపై రాళ్లు

విజయవాడ, ఫిబ్రవరి 25— ఇక్కడికి 25 కిలోమీటర్ల దూరంలో వున్న పెదఅవుటపల్లి వద్ద రైల్వే బ్రిడ్జిని ప్రేల్చివేయడానికి ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు ఈ రోజు తెల్లవారుఝామున ప్రయత్నించినట్టు ఇక్కడ రైల్వే డివిజనల్ కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలియవచ్చింది.

బ్రిడ్జికి స్వల్పమైన నష్టం వాటిల్లినదని తాత్కాలికంగా వ్యవధిలోనే తిరిగి బ్రాఫిక్ పునరుద్ధరించబడినదని అధికారులు తెలిపారు.

మరొక వార్త ప్రకారం కొంతమంది అనకాపల్లి, కాడేపల్లి స్టేషన్ల మధ్య ప్రయాణంలోవున్న గుడ్స్ బండిపై రాళ్ళు విసిరినవి. పెద్దమనుషు స్వల్పమైన గాయాలు తగిలాయిని తెలియవచ్చింది.

తెనాలివద్ద దాడి

ఈ రోజు తెనాలిస్టేషన్ క్యాబిన్‌పై కొందరు ఆందోళనకారులు దాడి చేశారు. క్యాబిన్ అసిస్టెంట్ స్టేషన్‌మాస్టరును సౌత్ క్యాబిన్‌నుంచి బయటకు లాగారని తెలియవచ్చింది.

క్యాబిన్‌పైన వారు ప్రేలుడు పదార్థాలు ఉసిరారని. కాని నష్టం జరగలేదని తెలిపింది.

పశ్చిమ గోదావరి జిల్లా విద్యార్థుల సమావేశం వాయిదా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఫిబ్రవరి 26— నవిమ్యక్తి కార్యక్రమం గురించి చర్చించడానికి ఇక్కడ వై. ఎన్. కళాశాలవద్ద 27 వ తేదీకి ఏర్పాటు చేసిన జిల్లా విద్యార్థులు, యువకుల సమావేశం మూర్చి రెండవ తేదీకి వాయిదా వేసినట్టు జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. స్వామినాయుడు నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

దీక్షిత్ ప్రకటన పట్ల శ్రీకృష్ణమూర్తినాయుడు హర్షం

హైదరాబాద్, ఫిబ్రవరి 25— ప్రత్యేక ఆంధ్ర కోర్కె విషయంలో కేంద్రం అరమరికలులేని మనస్సుతో వుందని, దాని మంచి చెడ్డలను బట్టి నిర్ణయిస్తుందని కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చేసిన ప్రకటనపట్ల ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గ సమితి కోశాధికారి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు నేడిక్కడ హర్షం వెలిబుచ్చారు.

రెండవ రాష్ట్రాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు సమస్య నుంచి ఆంధ్ర సమస్యను ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం వేరుచేయడం పట్ల కూడా శ్రీ నాయుడు సంతోషం వ్యక్తంచేశారు.

దౌర్జన్య చర్యలకు దిగకుండా, శాంతియుతంగా ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన ఆంధ్ర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రయోజనం రెండింతలు
శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు, మంచి నైపుణ్యంతో మిశ్రమం. ఉల్లాసకరమై లక్షలాది ప్రజలకు ఆనందమిచ్చే పనామా.
సంపూర్ణంగా భారతీయం—మన పనామా అమూల్యమైన విదేశ మారకం పొదుపుకు సహాయపడుతున్నది. అయితే అత్యధికంగా ఈ దేశంలో విదేశ కంపెనీలు తయారు చేసే సిగరెట్లన్నిటితో విదేశమారకం నష్టమై పోతున్నది.
Panama 20 CIGARETTES
పనామా
గోల్డెన్ టొబాకోవారి ఉత్పత్తి
GT (P) 708-TEL

సెడెన్‌బాల్. ఇందిరా గాంధి చర్చలు

న్యూఢిల్లి, ఫిబ్రవరి 25 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, మంగోలియా ప్రధాని సెడెన్‌బాల్‌లు నిన్న ఇక్కడి మూడు గంటలపాటు చర్చలు జరిపారు.

ఈ చర్చలలో అంతర్జాతీయ సమస్యలపై ఈ రెండు దేశాల మధ్య చాలా వరకు ఏకాభిప్రాయం కానవచ్చింది.

పాకిస్థాన్‌తో సంబంధాలు మెరుగుపరచుకొనడానికి ఇందిరా చేస్తున్న కృషిని శ్రీ సెడెన్‌బాల్‌కు ప్రధాని వివరించినట్టు తెలుస్తున్నది.

'లాఠీచార్జీలతో, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు'

శ్రీ గొలు లచ్చన్న విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 25— ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి అధ్యక్షుడుంటి ఆంధ్ర ప్రజా పరిషత్తు అధ్యక్షులు, కాసన మంత్రి సభ్యులు శ్రీ గొలు లచ్చన్న శీ విజయవాడలో, గుంటూరులో జరిగిన లాఠీ చార్జీలను ఖండించి ఈ కింది విధంగా ప్రకటించారు.

విధక్షణా రహితమైన లాఠీచార్జీలతో, నిర్బంధ విధానాలతో ఈ ఉద్యమాన్ని అణచివెయ్యగలమని ప్రభుత్వం వర్గాల వారు అభిప్రాయ పడుతున్నట్టు కనిపిస్తున్నది. ఇది చాలా పొరపాటు.

ప్రజా ఉద్యమంలో ఇటువంటి విధానాలు ప్రజలను రెచ్చగొట్టే కవ్వింపు చర్యలుగానే పరిగణింపబడతాయి. దానివల్ల ఏర్పడే ప్రమాదకరమైన పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది.

శాంతియుతంగా శాసనోల్లంఘనంచేసే సత్యాగ్రహులను అరెస్టులుచేసి కేసులు పెట్టి, శిక్షించడం వారి శిక్ష కర్తవ్యమేకాని, నిరాయుధులైన సత్యాగ్రహులను దౌర్జన్యంగా హింసించడం ప్రజలుసహించదు."

వర్తకులకు విజ్ఞప్తి

ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనోద్యమాన్ని ఆసరాగా తీసుకొని వర్తక లోకంలో కొందరు నిత్యావసర వస్తువులు, ఆహార ధాన్యాలు, డీజిల్, పెట్రోల్, కిరసనాయిలు వంటి మానవ దరలను విపరీతంగా పెంచి వేశారని, తమవద్ద ఎక్కువగా నిల్వలు వున్నప్పటికి "రాలేదు" అనే సాకులు చెప్పి బాక్ మార్కెటింగ్ ప్రారంభించారని ఆంధ్రలో అన్ని ప్రాంతాల ప్రజలనుంచి ఆక్రోశాలు వినవస్తున్నాయి.

వర్తక వర్గాలవారు ఈ నాటి పుణ్యమం చారిత్రక శిక్షణను గుర్తుచేసికోవలసినవి మనవి చేస్తున్నాను.

ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నది పవిత్రమైన లక్ష్యంతోనే అని అందరు గుర్తించుకోవాలి. స్వార్థంతో తెలిసో, తెలియకో అన్నింటి ధరలు పెంచి జన సామాన్యం జీవితాలను దుర్భరం చెయ్యడం తగదు.

తమ ప్రస్తుత జీవితాన్ని కష్టమయం చేసికొని కూడా పోరాటాన్ని కొనసాగిస్తున్న విద్యార్థులు, యువ కర్తలు ప్రజా జీవితాన్ని దుర్భరంచేసే బ్లాక్ మార్కెటీర్లను క్షమించలేని పరిస్థితి కల్పించవలసినవి, వారి ఓర్మిని కోల్పోయినపుడు న్యాయాన్ని తమ చేతులలోకి తీసుకొనే ప్రమాదం రాకుండా వర్తక వర్గాలు ముందుగానే చారిత్రక బాధ్యతను సామూహిక ధర్మాన్ని గుర్తించవలసినవి విజ్ఞప్తిచేస్తున్నాను."

రాష్ట్రోతరులకు విజ్ఞప్తి

"ముక్కోటి ఆంధ్రులు కొనసాగిస్తున్న ప్రత్యేకాంధ్ర రాష్ట్ర పాదనోద్యమానికి మద్దతుగా మద్రాసులో ప్రత్యేకాంధ్ర దీక్ష సమితిని స్థాపించి రిలే నిరాహారదీక్ష శిబిరాలను ప్రారంభించి తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్న సినీ కళాకారులకు, మద్రాసు ఆంధ్ర సంఘం, మహిళా సంఘం, బాలానంద సంఘం సభ్యులకు ఆంధ్ర ఉద్యమకారుల తరపున కృతజ్ఞతాభివందనాలను తెలుపుతున్నాను.

"మద్రాసు ఆంధ్రులు వలెనే ఢిల్లీలో బొంబాయి, కలకత్తా, అహమ్మదాబాద్, బరోడా, పూనా, నాగపూర్, భర్తపూర్, కటకం, బరంపురం, తదితర నగరాలలోని ఆంధ్ర ప్రజలు, ఆంధ్ర సంస్థలు ఈ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకు సమగ్ర కార్యాచరణ సమితులను ఏర్పాటు చేసి శిబిరాలను ప్రారంభించవలెనని, ముక్కోటి ఆంధ్రుల పవిత్ర ఆశయమైన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు తమకు సానుభూతి సహకారాలను అందచేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

విశాఖ సమీపంలో రిలే నిరాహారదీక్షలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఫిబ్రవరి 25— డెయిరీ ఫారమ్ సెక్షన్‌వద్ద యువజన కార్యాచరణ సంఘం నెలకొల్పిన నిరాహారదీక్ష శిబిరానికి చినగాదిలి గ్రామం మున్సబు శ్రీ పట్టి అప్పారావు ప్రారంభోత్సవం చేశారు.

అయిదుగురు మొదటి రోజున నిరాహార దీక్షలలో పాల్గొన్నారు.

మధురవాడ సమీపంలోని చంద్రం పాలెం వద్ద రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి.

పొగాకు రైతులకు జరుగుతున్న అన్యాయం

ఆంధ్ర సేన కార్యకర్తల హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 25— రాష్ట్ర ఆంధ్రసేన అధ్యక్షులు శ్రీ మాదాల జానకిరామ్ ఆంధ్రసేన కన్వీనరు శ్రీ వి. అప్పల నాయుడు ఈ విధంగా ప్రకటన చేస్తున్నారు

రైతు సేవకులమని చెప్పుకునే కొందరు వ్యాపారస్థులు గుంటూరు నుంచి హైదరాబాదు వెళ్ళి ప్రతి అమ్మకం విషయమై కొత్త కొత్త పద్ధతులను ప్రవేశపెట్టటకు ప్రయత్నాలు చేస్తు వచ్చినట్టుగా గుంటూరు జిల్లా ఆంధ్రసేన కార్యాలయానికి సమాచారం అందినది.

"ఇప్పుడిప్పుడే ఆంధ్ర ప్రాంతంలో ప్రతిపంట విరివిగా పండిస్తున్నారు. గత సంవత్సరం ప్రతి వ్యాపారులు గ్రామాలకు వెళ్ళి రైతుల దగ్గర ప్రతిని కొనుగోలుచేసి వేంటనే సొమ్మును చెల్లించు రీతిలో వున్నది. కాని ఈ సంవత్సరం కొందరు వ్యాపారస్థులు కుట్ర ప్రకారం ప్రతిని యార్డులోనికి తెచ్చి కమిషన్ వ్యాపారస్థుల గిడ్డంగులలోవుంచి అమ్మకం చేయవలసివుంది. అంటే ఇప్పటివరకు జరుగుతున్న మిర్చి అమ్మకం మారిగిరి ప్రతి అమ్మకం యార్డులో పెట్టి అమ్మట జరిగినచో ఒక్కొక్క ప్రతి బేలునుంచి ఘూరు రు 10/— లు నుంచి రు 12-50 పైన వరకు రైతులు నుంచి అక్రమంగా వ్యాపారస్థుల చేతికి పోతుంది. అంతేగాక యార్డులో విల్వవున్న ప్రతి బేలకు అగ్ని ప్రమాదాల నుంచి రక్షణ ఉండదు. పైపెచ్చు రైతులు ప్రతిని అమ్మిన వెంటనే సొమ్ము కమిషన్ వ్యాపారస్థుల నుంచి పొందుటకు 10, 15 రోజులు కమిషన్ వ్యాపారస్థుల దగ్గర ఎదిగావులు పడవలసి యుంది.

"దీనివలన రైతులకు రోజుకు అదనంగా రు 5/— లు చొప్పున వారు భద్రులు అగుటకు వీలుకలదు. ఇది పూర్తిగా రైతులు భరించవలసిన నష్టమే. దీనివలన రైతులలో విరుక్తాభావం ఏర్పడును.

యార్డులోపెట్టి ప్రతిని అమ్మే పద్ధతి వలన రైతులు తీవ్రంగా నష్టపోయేదరని అక్రమంగా వ్యాపారస్థులు లాభిస్తారని ఆంధ్రసేన నిశితంగా విమర్శిస్తున్నది. ఈ విషయాన్ని ముఖ్యంగా రైతాంగం గుర్తించి కొందరు వ్యాపారస్థుల కుట్రలను చిన్నాభిన్నం చేయాలని రైతాంగానికి ఆంధ్ర సేన విజ్ఞప్తి చేస్తుంది. అక్రమంగా లాభాలు సంపాదించే వ్యాపారస్థులపై ఆంధ్ర సేన ఒక కన్నువేసి వుంటుందని హెచ్చరిక చేస్తున్నాము."

జూనియర్ ఇంజనీర్ల ప్రతిపత్తి

ఉద్యోగుల నాయకుని వివరణ

విజయవాడ, ఫిబ్రవరి 25— డిప్లమో హోల్డర్ల వేతనాల విషయంలో హైకోర్టు తీర్పు వలితంగా ప్రస్తుతం జూనియర్ ఇంజనీర్లకు ఇస్తున్న వేతనాలనే ఇవ్వాలని డిప్లమో హోల్డర్ల సంఘం అధ్యక్షుడు పజ్జ వి చేశారని. జూనియర్ ఇంజనీర్లను గజిటెడ్ ఉద్యోగులుగాను, సూపర్ వైజర్లను నాన్-గెజిటెడ్ ఉద్యోగులుగాను పరిగణించా వారిద్దరువురికి ఒకే వేతనం ఇవ్వడం హేతుబద్ధంగా లేదని ఆంధ్ర జూనియర్ ఇంజనీర్ల సంఘం కేంద్ర కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ఎస్. వి. ఆర్. కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

హేతుబద్ధంగా డిప్లమో హోల్డర్లకు, గ్రాడ్యుయేట్ జూనియర్ ఇంజనీర్లకు వేతనంలో తేడావుండాలని కూడా ఆయన పేర్కొన్నారు.

18 మంది మహిళలకు 15 రోజుల జైలుశిక్ష

రాజమండ్రి, ఫిబ్రవరి 25— ఇక్కడ స్టేట్ బ్యాంకు ఎదుట నిన్న పికెటింగ్ జరిపిన శ్రీమతి కాశిబిల్ల వెంకటరమణమ్మతో సహా అరెస్టుఅయిన 18 మంది మహిళలకు మొదటి తరగతి మేజిస్ట్రేట్ శ్రీ కె. శ్రీహరి రావు 15 రోజుల సాధారణ జైలుశిక్ష విధించారు.

పట్టణంలో రెండు మూడు కేసులలో వున్న పి. దేవేంద్రరావు, రంధి నారాయణ రావు, నాగేశ్వరరావు, డి. రామకృష్ణ, పి. వి. బి. కృష్ణాజి, ఇ. హనుమంతరావులను పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు.

మొవ్వలో 25 మంది అరెస్టు

చినముత్తేవిలో వాగాడాల ప్రదర్శన

మొవ్వ, ఫిబ్రవరి 25— మొన్న కృష్ణా జిల్లా మొవ్వలో బంద్ జయప్రదంగా జరిగినది.

పెదుమోలు యిరోజకవర్గం కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి రామకృష్ణారావు నాయకత్వాన సుమారు రెండు వందల మంది కూచిపూడి పోలీసుస్టేషన్ ముందు పికెటింగ్ జరిపారు. శ్రీ గొట్టిపాటి రామకృష్ణారావు పోలీసు స్టేషన్‌పై జై ఆంధ్ర పతాకను ఎగురవేశారు.

మొవ్వ, భట్లపెనుమర్రు, పెడపనగల్లు, గ్రామస్థులు, శ్రీలంక దీవిలో పాల్గొనినారు. ఆ సందర్భంలో 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టు అయినవారిలో మొవ్వ సర్పంచ్ శ్రీ మండలి వెంకటజనవరావు కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గోవాడ మల్లికార్జునరావు వున్నారు.

వాగాడాల ప్రదర్శన

చినముత్తేవిలో ఆంధ్రసేన, వర్తక సంఘం ఆధ్వర్యాన రెండువందల మందితో వాగాడాల ఊరేగింపు జరిగినది.

ప్రతిరోజు నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు.

ఎల్ ఆఫీస్, కయిరోల సహ్య టెలిఫోన్ సంబంధాలు నెలకొల్పుకొనాలన్న ప్రతిపాదనను ఈఐపు తిరస్కరించినందుకు ఇఱ్ఱా యెల్ రక్షణమంత్రి మోషిడియాన్ విచారం వెలిబుచ్చారు.

శ్రీ రాధేశ్యామ్ పాఠక్ మరణం

అలహాబాద్, ఫిబ్రవరి 25— ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ వీరుడు శ్రీ రాధేశ్యామ్ పాఠక్ నిన్న సాయంత్రం ఇక్కడ మరణించారు.

74 సంవత్సరాల వయస్సు కల్గిన శ్రీ రాధేశ్యామ్, శ్రీయుతులు జవహర్‌లాల్ నెహ్రూ, రఫీ అహ్మద్ కిద్వాయ్, మదన మోహన్ మాలవీయ, మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్‌లతోనున్నహితో సహచరుడు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో శ్రీ పాఠక్ ఏడుసార్లు జైలు శిక్ష అనుభవించారు.

శ్రీ కవిరాజ్ మనోరంజన్ రాయ్‌చౌదరి మరణం

కలకత్తా, ఫిబ్రవరి 25— ప్రముఖ కాంగ్రెసు నాయకుడు శ్రీ కవిరాజ్ మనోరంజన్ రాయ్‌చౌదరి నిన్నరాత్రి ఇక్కడ ఆయన గృహంలో మరణించారు.

మహాతాతి శిక్షణిశేషన్ వంటి పెక్కు సంస్థలకు వ్యవస్థాపకుడైన శ్రీ చౌదరి బాలకాలం నుంచి అస్వస్థులుగా వుంటున్నారు. ఆయనకు భార్య, నలుగురు కొడుకులు, నలుగురు కుమార్తెలు వున్నారు.

ప్రకాశం జిల్లాలో విద్యాసంస్థల మూసివేత

ఒంగోలు, ఫిబ్రవరి 25— ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రభుత్వం విద్యాసంస్థలను కలెక్టర్ ఉత్తర్వులపై ప్రకారం 1973 మార్చి నాలుగవ తేదీవరకు మూసివేయగలరని ఇక్కడ జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేశారు.

చల్లపల్లిలో టీచర్ ఊరేగింపు, సభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 25— కృష్ణాజిల్లా దివి తాలూకా చల్లపల్లిలో దివి తాలూకా ఉపాధ్యాయులు సుమారు వెయ్యిమంది ఊరేగింపు జరిపారు. కాసన మంత్రి సభ్యులు శ్రీ కొలూరు కోటేశ్వరరావు నాయకత్వం వహించారు.

కల్లపల్లి అప్పర్ ప్రైయమరీస్కూల్‌లో జరిగిన పెద్ద బహిరంగసభకు అవనిగడ్డ సమితి ప్రెసిడెంట్ శ్రీ మండల వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ కొల్లూరి కోటేశ్వరరావు, ఎస్. ఆర్. హనుమంతరావు, కె. బాలకోటేశ్వరరావు, చలసాని రామకృష్ణ, శ్రీమతి వల్లభనేని కస్తూరి ప్రభృతులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

శ్రీ కోనేరు పట్టాభిరామయ్య వందన సమర్పణం చేశారు. శ్రీమతి వల్లభనేని కస్తూరి "జై ఆంధ్ర" బుర్రకథ చెప్పారు.

శ్రీమతి గద్దె కృష్ణకుమారి ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 25— ఆంధ్ర మహిళా సేన కన్వీనర్ శ్రీమతి గద్దె కృష్ణకుమారి ఇలా ప్రకటిస్తున్నారు:

"నాలుగు మాసాలుగా ముక్కోటి ఆంధ్రులు ముక్తకంఠంతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని ఘోషిస్తున్నారు. పెక్కుమంది విద్యార్థులు అమరులుకూడా అయారు. ఎందరో మహిళలు, విద్యార్థినులు, విద్యార్థులు తుపాకి గుండ్లకు, లాఠీఛార్జీల గాయాలకు గురి అయినారు. వారిలో త్యాగ విరతితో ఆంధ్ర ఉద్యమం మహోన్నత స్థాయికి చేరుకుంది.

అటువంటి తరుణంలో దాధ్యులైన నాయకుల మధ్య మనస్పర్థలు, విభేదాలు సృష్టించి ఉద్యమాన్ని బలహీనపరచే ప్రకటనలు చేయడం శోచనీయం.

ఇటువంటి ప్రకటనలను ప్రతిఆంధ్రుడు ఖండించాలి. సమస్య పరిష్కారానికి చర్చలు జరపడం చాలా అవసరం. స్వాతంత్ర్య పోరాటంలో అనాటి బ్రిటిష్ రాజ్యాధినేతలతో మహాత్మాగాంధి, అనేక పర్యాయాలు చర్చలు జరిపారన్న విషయం గుర్తుకు తెచ్చుకోవాలి.

ముక్కోటి ఆంధ్రుల నాయకుడు శ్రీ టి. వి. సుబ్బారెడ్డి నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసంపుంచి శాంతియుతంగా పుద్యమాన్ని ఉధృతంగా మనం రాష్ట్రం నిర్మాణంచేసేవరకు కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

'వెంటనే పనులలో చెరవలసింది'

ప్రభుత్వోద్యోగులకు శ్రీ మద్దూరి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25— కనీసం మార్చి ఒకటవ తేదీనాటికైనా పనులలోకి చేరవలసింది గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు మాజీ రాష్ట్ర మంత్రి శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి మొన్న విజ్ఞప్తిచేశారు.

నిన్న చేసిన ఒక పత్రికా ప్రకటనలో, జెమనివారణ కార్యక్రమాలకు ఇటీవల కేంద్రం విడుదల చేసిన తొమ్మిది కోట్ల రూపాయలు మార్చి నెల చివరికి ఖర్చు చేయవలసివుందని ఆయన గుర్తు చేశారు.

ఉద్యోగులు గనుక పనులలో చేరకపోతే ఆ మొత్తం మురిగిపోతుందని, ప్రజలు మరిన్ని ఇడుములకు లోనౌతారని ఆయన అన్నారు.

రైల్వే రక్షక దళం పునర్నిర్మాణం

రైల్వే కమిటి లోకసభకు సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— రైల్వే రక్షకదళాన్ని ఏ లక్ష్యంకోసం ఏర్పాటు చేయడం జరిగిందో ఆ లక్ష్యాలను సాధించడానికి, ఈ దళంపై చేస్తున్న వ్యయం ప్రయోజనాలకు సరితూగే విధంగా చేయడానికి దళాన్ని పునర్నిర్మించవలసిన అవశ్యకతకలదని రైల్వే సంప్రదాయాల సంఘం ఉద్ఘాటించింది.

కమిటి చైర్మన్ శ్రీ ఆర్. కె. సిన్హ నేడు లోకసభలో "వ్యాపారం-తదనుబంధ సమస్యలు" అన్న అంశంపై వివేదిక సమర్పిస్తూ రైల్వే శాఖ రక్షక దళాన్ని విస్తరీకంగా పెంచిందని, ఈ దళంపై ఇప్పుడు వ్యయం సంవత్సరానికి 72 కోట్ల రూపాయల వరకు వుందని అన్నారు.

"ఆంధ్రలో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి"

సంక్షోభ పరిష్కారానికి శ్రీ బాజ్‌పాయ్ సూచన

పిమోగా, ఫిబ్రవరి 25— ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కావాలని ఆంధ్రులు జరుపుకున్న ఆందోళన సహజసిద్ధమైనదేనని, అందువల్ల వారికోర్కెను అంగీకరించితిరక తప్పదని జనసంఘం నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఆంధ్రలో జరుగుతున్న బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమంలాంటి ఉద్యమం ఎక్కడ జరిగినా, ప్రత్యేక రాష్ట్రంకావాలని ప్రజలు కోరినా గోవాలో జరిగినట్టుగా ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని సూచించారు.

జాతీయ సమన్వయలపట్ల న్యాయంగాను, పిందనలకు అనుగుణంగాను వ్యవహరించడానికి ప్రధానమంత్రి సుముఖంగావున్నట్టు విరూపించకపోతే ప్రతిపక్షాలు అమెతో సహకరించడంలేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

జనసంఘం కర్నాటక శాఖ వార్షిక సదస్సు సందర్భంగా ఆయన ఇక్కడకు వచ్చారు. సదస్సు నిన్న ప్రారంభమైంది.

రెండు రోజులపాటు జరిగే సదస్సు సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ అలా అన్నారు:

ప్రతిపక్ష పార్టీలు "జాతి విద్రోహకమైనవి, దేశద్రోహ"మైనవని ఇటీవల అమె చేసిన వ్యాఖ్యను ముందు ఉపసంహరించుకోవాలని అమెను శ్రీ బాజ్‌పాయ్ కోరారు.

ప్రతిపక్షాలుగాని, ప్రజలుగాని ఎన్నడు ప్రధానమంత్రికి వ్యతిరేకంగా వ్యవహరించలేదని, అన్ని సమస్యలలోను ప్రధానమంత్రే ప్రజలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

అరెస్టు అయిన ఉద్యమకారులకు జైలు శిక్షలు

శ్రీకాళహస్తిలో

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 25— ప్రత్యేక ఆంధ్రోద్యమం సందర్భంగా ఇక్కడ ఆంధ్ర ఏకాకాన్ని ప్రతిష్ఠించడానికి ప్రయత్నించిన ఐదు, ఆరుజట్ల సభ్యులకు స్థానిక మొదటి తరగతి మేజిస్ట్రేట్ జైలుశిక్షలు విధించారు.

శివజట్టు సభ్యులు శ్రీయుతులు వి. ఆర్. పాండురంగయ్య చెట్టి (లీలా ప్రెస్ యజమాని) రామాయణం గంగయ్య, ఎ. సుబ్రహ్మణ్యం, బి. నాదముని చెట్టి, టి. మోహన్ (కలంకారి అప్పు కళాకారుడు) లకు విడివిడిగాఐదారాలు విడిజైలు శిక్షలు, ఆరవజట్టు సభ్యులు శ్రీయుతులు అవుల శ్రీరాములు, ఎం. ఆర్. కుప్పుస్వామి మొదలియార్, వేలూరి పట్చిదానందం, ఎం. శ్రీనివాసులు, వెంకటరి పోలిస్ అను వారలకు విడివిడిగా ఆరువారాలు విడిజైలు శిక్షలు విధించబడినవి.

రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 25— మొదట ముల్కీరూల్స్ రద్దుచేయాలని, తరువాత ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ ప్రదుత్వోద్యోగులు సమ్మె ప్రారంభించి 86 రోజులు దాటిందని, కొద్దివేతనాలు కలిగిన డ్రైవర్లుకూడా సమ్మెలో పాల్గొంటూ, ప్రత్యేక రాష్ట్ర వాదనకు తమ త్యాగాలు సిద్ధంగా వున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎం. రసూల్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

వేళ్ళాటున సమర్పిస్తున్నవారు ముందుకు వచ్చి సమ్మెచేస్తున్న ఉద్యోగులకు, ముఖ్యముగా తక్కువ జీతాలుపొందే డ్రైవర్లు, పోస్టాఫీసులకు సాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉదారంగా సహాయపడుతున్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ, అంతిమ విజయం మనదేనని, ఉద్యమాన్ని ప్రపంచంలో ఏ శక్తి అడ్డుకోలేదని శ్రీ రసూల్ పేర్కొన్నారు.

అనధికార ప్రజాభిప్రాయ సేకరణ

శ్రీ ప్రగడ కోటయ్య సూచనకు నెల్లూరు ప్రముఖుల మద్దతు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 25— ఆంధ్రప్రదేశ్ విభజనసమస్యపై కేంద్రప్రభుత్వం ఆంధ్రలో ప్రజాభిప్రాయ సేకరణకు పోలింగ్ జరపకపోతే పూర్వపు ఆంధ్ర రాష్ట్రాన్నే తిరిగి నిర్మించుకొనే విషయంలో ఆంధ్రుల అభిమతాన్ని ద్రువపర్చే నిమిత్తం ఈ సంవత్సరం మార్చి ఆఖరుకు అనధికారికంగా ప్రజాభిప్రాయసేకరణ జరగాలని ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితికి చెందిన శ్రీ ప్రగడ కోటయ్యచేసిన సూచనపట్ల మాజీ శాసనసభ్యుడు శ్రీ డి. నరసింహం నెల్లూరు జిల్లా వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పి. సి. సుబ్బారాయుడు ఒక సంయుక్త ప్రకటనలో హర్షం ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ విభజనకు ఆంధ్రులు నాలు నెలలకు పైగా ఆందోళన సాగిస్తున్నారని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాలో పనులు స్తంభించిపోయినాయని, కమ్యూనికేషన్లకు అంతరాయం కల్గినాయని అనుచు, ఈ ఉద్యమాన్ని అణచివేయ బోలిసుబలంతో అణచివేయవచ్చునని ప్రధాన మంత్రి భావించడం దురదృష్టమని వారు విమర్శించారు.

దృఢదీక్ష ప్రతులైన ఆంధ్రుల అవగతం ఉల్లంఘనాన్ని పెముచేయడం సాధ్యం కాదన్నసంగతి అమె గుర్తుంచుకోవడం అవసరమని వారు స్పష్టంచేశారు.

అనధికార ప్రజాభిప్రాయ సేకరణ పలితాలు వెల్లడైన తరువాత, ప్రధాని ఇందిరా మెడాటిని ఎలా అణచివేయడానికి ప్రయత్నిస్తున్నదని ప్రజాస్వామ్య లోకానికి బాగా తెలుస్తుందని, అప్పుడు ఆంధ్రుల అభిమతాన్ని కాదనడం అమెకు సాధ్యంకాదని, ప్రజల ఆందోళనకు తగిన గౌరవమివ్వక తప్పదని వారు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సభలు—సమావేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 25— విజయవాడ రోటరీక్లబ్ సాధారణ సమావేశం. ఇక్కడి రోటరీ చిల్డ్రన్స్ ఆడిటోరియంలో 26 వ తేదీ సోమవారం సాయంత్రం 6.30 గంటలకు జరుగుతుంది. సెలిఫోన్స్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. ఆర్. రామానుజం సెలిఫోన్ కమ్యూనికేషన్స్ అనే అంశంపై ప్రసంగిస్తారు.

ప్రధానితో మాజీ మంత్రుల చర్చలు

శాసనసభ్యుడు శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు హర్షం

విశాఖపట్నం, ఫిబ్రవరి 25— ఢిల్లీలో గత గురువారం జరిగిన కాంగ్రెసు కేంద్ర కార్యాచరణ సమితి సమావేశంలో పాల్గొన్న శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు నిన్న ఒక ప్రకటనలో, మాజీమంత్రులు శ్రీయుతులు బనిరెడ్డి, కృష్ణమూర్తినాయుడు, మూర్తిరాజు ఢిల్లీలో ప్రధానితోను, కాంగ్రెసు అధ్యక్షునితోను జరిపిన చర్చలపట్ల హర్షం వెలిబుచ్చారు.

చర్చలకు రావలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మలనుంచి ఆహ్వానం వస్తే దాన్ని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అమోదించగలరన్న ఆశాభావాన్ని శ్రీ రాజు వెలిబుచ్చారు.

కడపజిల్లా కలెక్టర్ అనుచిత చర్య

కడప సీనియర్ న్యాయవాది విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, ఫిబ్రవరి 25— ప్రభుత్వ న్యాయవాదిని నియమించడం, తొలగించడం అన్నది ప్రభుత్వం అధికార పరిధులలో మాత్రమే వున్న వ్యవహారమైనా, కడపజిల్లా కలెక్టర్ ఇటీవల గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎనిచేస్తున్న శ్రీ టి. రాధాకృష్ణరెడ్డిని తొలగించి అయన స్థానంలో శ్రీ జె. నరసింహులును నియమించినందుకు జిల్లా న్యాయవాదులందరు చకితులైనారని మాజీ పార్లమెంటు సభ్యుడు సీనియరు లాయరు అయిన శ్రీ ఉటుకూరు రామిరెడ్డి మొన్న సాయంత్రం విమర్శించారు.

సి. ఆర్. పి. చే నిరాహారదీక్ష శిబిరం తీసివేత

మొన్న రాత్రి ఇక్కడ జరిగిన సభలో శ్రీ కల్లూలు రంగారెడ్డి, జిల్లా మహిళా కార్యాచరణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి కె. రాజలక్ష్మి ప్రసంగిస్తూ సి. ఆర్. పి. సహకారంతో కడపలో నిర్మించిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ తివివెయించడమేగాక, మరొక శిబిరంలో వున్నవారిని కొట్టించారని. ఇది వ్యక్తిగత విద్వేషానికి చిహ్నమని. అధ్యక్ష పర్యటనను లారీలో తిసుకొని వెళ్ళారని. అంతేగాక తగులబెట్టారని ఆరోపించారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ తన అధికారాల పరిధిని మించి వ్యవహరించాడని ఆరోపించారు.

శాంతికాముకులైన ప్రజలను రెచ్చగొట్టే విధంగా అయిన ఎట్టి పనులు చేయకుండా నిరోధించాలని జిల్లా కలెక్టర్‌కు, ప్రభుత్వానికి వారు విజ్ఞప్తిచేశారు.

శ్రీ యుతులు ఎం. హనుమంతరెడ్డి, జి. హెచ్. శాస్త్రి, ఆర్. రాజగోపాలరెడ్డి, డి. చంద్రహాసనారెడ్డి ప్రసంగించారు.

మాజీ మంత్రి వివరణ

నరసింహారావు మంత్రివర్గం రాజీనామా చేసిన తరువాత ఆయన మంత్రివర్గంలో ఏ సభ్యుడైనా పర్యటనకు బయలుదేరడం మొదటిసారిగా ఇక్కడ ప్రారంభమైనట్టు చెప్పబడుతున్నది.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ, తన స్వంత నియోజకవర్గమైన లక్కిరెడ్డిపల్లిలో పర్యటించనున్నట్టు తెలియజేశారు.

ఇండియా, బంగ్లాల మధ్య పార్శిల్ సర్వీస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— ఇండియా, బంగ్లాదేశ్ మధ్య మార్చి ఒకటవ తేదీ నుంచి పార్శిల్ సర్వీసు ప్రవేశపెడతారు.

1973 ఫిబ్రవరి 26 సోమవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర
మాఘ బహుళ నవమి
నవమి: రా॥ 12-36
జ్యేష్ఠ: రా॥ 7-24
వర్జ్యం: తె॥ 4.22 నుంచి 6-10 వరకు

1973 ఫిబ్రవరి 27 మంగళవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర
మాఘ బహుళ దశమి
దశమి: రా॥ 2-56
మూల: రా॥ 10-16
వర్జ్యం: రా॥ 8-28 నుంచి 10.16 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

'ఆంధ్రోద్యమం వేదికలపై పరస్పర విమర్శలు వద్దు'

"కాకాని బ్రిగేడ్" విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 25— కాకాని బ్రిగేడ్ రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ అలపాటి శివాజీ, అప్పనేనిజల్లు శ్రీ అక్కినేని టోను, శ్రీ అడుసుమిల్లి జయప్రకాశ్ ఈ కింది విధంగా తెలియచేశారు:

"రాష్ట్రంలో ఉద్యమాన్ని నిర్వహించే నాయకులు, సంస్థలు వారు పంపిన దృక్పథాలలో ఇటీవల ప్రకటనలు, విమర్శలు చేస్తున్నారు.

దృక్పథాలు వేరైనా, సంయమనమైన పద్ధతిలో పరస్పర విమర్శలు లేకుండా నిర్వహించుకొనే పద్ధతులను విడనాడి, ఆంధ్రోద్యమ వేదికను భవిష్యత్తులో తమ పార్టీల స్వలాభాలకు ఉపయోగించుకొనే యత్నం కొనసాగుతున్నట్లు కనిపిస్తున్నది.

ఉద్యమంలోకి రానివారిపట్ల చూపవలసిన వైఖరిని ఉద్యమంలో పనిచేస్తున్నవారి పట్ల కూడా చూపిస్తూ వుండడం విచిత్రంగా వున్నది. రాష్ట్ర

"షరతులకు అంగీకరిస్తే ప్రధానితో చర్చలకు సిద్ధమే"

గుంటూరులో శ్రీ బి. వి. పునరుద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 24— తాను మూడించిన షరతులను ప్రధాని అంగీకరించి పక్షంలో చర్చలకు తాను సిద్ధమేనని ఆంధ్ర కాంగ్రెసు నాయకుడు నేదిక్కడ పునరుద్ఘాటించారు.

సి. ఆర్. పి. ని ఆంధ్రనుంచి తరలించినట్లు ఆంధ్రులకు స్పష్టంగా కనబడాలని, పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపే విషయం ఆలోచించగలమని కేంద్రం ప్రకటించాలని ఆయన అన్నారు.

డిటెన్యూలను ప్రభుత్వమే విడుదల చేయాలని ఆయన కోరారు.

ఆంధ్ర సమస్యపై చర్చలకు ఢిల్లీ రావాలని, అలావస్తే తాను, ప్రధాని కూడా చర్చించగలమని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శర్మ ఆహ్వానిస్తే, దానికి మీ సమాధానం ఎలా వుంటుందని అని ప్రశ్నించగా ప్రధానితో సంప్రతింపులు ప్రయోజనకారి కాలవుకాబట్టి ఆ ఆహ్వానాన్ని అంగీకరించడానికి తనకు ఎట్టి అభ్యంతరం వుండబోదని శ్రీ బి. వి. చెప్పారు.

రాష్ట్రం పునర్వ్యవస్థీకరణ గురించి ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ ఆంధ్ర సమస్యను వేడుగా పరిశీలించవలసిన విషయమని ప్రధానిచేసిన ప్రకటన అమెకు ఈ విషయంలోగల ఆసక్తిని సూచిస్తున్నదని ఆయన అన్నారు.

లెజిస్లేటర్లు తమ సభ్యత్వాలకు రాజీనామా చేయడంవల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆస్తుల పంపిణీకి సంబంధించిన వ్యవహారాల పరిశీలనకు లెజిస్లేచర్ పనిచేయటం ఎంతైన అవసరమని శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

ఉద్యమం సన్నగిలినదని భావించడం తగదని, ఉద్యమాన్ని నాశనంచేసేవరకు ఈ ఉద్యమం ఆగబోదని ఆయన చెప్పారు.

కొంతమంది సమైక్యతావాదులు ఢిల్లీలో కూర్చొని ప్రధానికి వదేవదే తమ వైఖరిని వివరిస్తుండగా, వాస్తవ విషయాలను ప్రధానికి తెలియజేయకుండా వుండడం ఉద్యమానికి అవరోధమని మనసహచరులు భావించి, ఢిల్లీ వెళ్ళారని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

అసెంబ్లీ రద్దు ప్రతిపాదనకు సమర్థన

కాకినాడ న్యాయవాదుల సంఘం తీర్మానాలు

కాకినాడ, ఫిబ్రవరి 25— రాష్ట్ర విభజన సమస్యపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని రద్దుచేసి, వెంటనే ఎన్నికలు జరిపించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంచేసిన సూచనను బలపడుతూ కాకినాడ న్యాయవాదుల సంఘం వారు తీర్మానాలు చేశారు.

ప్రస్తుత సంక్షోభం పరిష్కారానికి ఇకొక్కటే రాజ్యాంగబద్ధమైన మార్గమని వీరు పేర్కొన్నారు.

గెజిటెడ్ అధికార్ల సంఘం కార్యదర్శి ప్రకటన

ఆంధ్ర గెజిటెడ్ అధికార్ల సంఘం కార్యదర్శి శ్రీ నెమికలప్ప ఒక ప్రకటన చేస్తూ, 18 వ తేదీన సమావేశమైన తూర్పు గోదావరి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘాల ప్రతినిధులు ప్రస్తుత ఉద్యమంలోని కార్యక్రమాలను సమన్వయ పరచడానికి సంయుక్త కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు.

గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులసంఘాల మధ్య సమన్వయ కృషికి ఒక సమన్వయ సంఘాన్ని కూడా నెలకొల్పినట్లు ఆయన చెప్పారు.

ఉపాధ్యాయుల ప్రకటన

ఈ నెల 12వ తేదీనుంచి ఉపాధ్యాయులు నిరవధిక సమ్మె జరుపుతున్నారని, జిల్లా కలెక్టర్ 22వ తేదీ వరకు సెలవులు ప్రకటించారని, ఈ సెలవు తరువాతి పాఠశాలలు తెరచినప్పటికి హాజరు కావలదని సమ్మె కొనసాగించాలని కాకినాడ మునిసిపల్ ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు సంఘ కార్యదర్శి శ్రీ కె. శేషారావు విజ్ఞప్తిచేశారు.

సమ్మెలోవున్న ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం చేయాలని ఆయన ఐక్య కార్యాచరణ సమితివారికి, తదితర సంస్థలవారికి విజ్ఞప్తిచేశారు.

భారతీయ భాషలపై సంస్కృతం ప్రభావం

శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 25— 16 భారతీయ భాషలు, వాటి సాహిత్యాల వికాసానికి సంస్కృతం ఎంతో దోహదం చేసిందని ప్రముఖ తెలుగు కవి శ్రీ మధునా ఎంతుల సత్యనారాయణ శాస్త్రి ఇక్కడ హిందీపుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తూ చెప్పారు.

హిందీ భాషా వ్యాప్తికి సాహిత్య కళామందిర్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

సభకు ప్రముఖ హిందీపండిత్ శ్రీ అశ్రేసీతారామ్ అధ్యక్షతవహించారు. ప్రిన్సిపాల్ శ్రీ హెచ్. ఎస్. ఎమ్. కాశేశ్వరరావు సభికులకు స్వాగతం చెప్పారు.

"ఉద్యమనాయకులను విడుదల చేయాలి"

ప్రభుత్వానికి కాకాని బ్రిగేడ్ కాకినాడ శాఖ అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, ఫిబ్రవరి 25— కాకాని బ్రిగేడ్ అధ్యక్షుడు శ్రీ గుడిదాన వెంకట్రావు, పిలిమ్‌పాన్సు అసోసియేషన్స్ కన్వీనర్ శ్రీ డి. వి. ప్రసాద్ బాబు, పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మీసాల గాంధీ, యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సూకల మురళి ఈనెల 22 న చేసిన సంయుక్త ప్రకటనలో ప్రత్యేక ఆంధ్రోద్యమ నాయకులను అంతరంగిక భద్రత చట్టంక్రింద నిర్బంధరహితంగా అరెస్టు చేయడంపట్ల తీవ్ర విచారం ప్రకటిస్తూ ఉద్యమ నాయకుల అరెస్టులను ఖండించారు. అరెస్టు అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రజా ఉద్యమాన్ని చెన్నుపోటు పొడవడానికి ప్రయత్నించేవారి కార్యకలాపాలను ఒక కంట కనిపెట్టి వుండి, వారి అటుల పోకుండా పూడేటట్టు చూడవలసిందని రాకినాడ పౌరులకు విజ్ఞప్తి చేశారు.

ఇటీవల ఇన్కర్మిన్‌చేసిన కాకినాడ పట్టణ సంయుక్త కార్యాచరణ సమితి సభ్యుల ధోరణిని వారి కార్యకలాపాలను విశదంగా విమర్శించారు. ఆంధ్రోద్యమాన్ని తీవ్రస్థాయిలో నిర్వహించడానికి విస్తార కార్యక్రమాలతో ఒక కొత్త కార్యాచరణ సమితిని తక్షణమే ఎర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

ఆదివారంనాడు విజయవాడలో జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపు దృశ్యం

సమగ్ర రాష్ట్రం కొనసాగడంవల్ల కలిగే వివిధ ప్రయోజనాలు

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల ప్రజలకు వివరించాలని కేంద్ర నాయకుల సలహా

అన్ని వర్గాలతో చర్చలద్వారా సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనాలని ఢిల్లీనుంచి వచ్చిన తర్వాత శ్రీ సూకల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 25—

ఉభయ ప్రాంతాలకు గాలని ప్రజలలో అధిక సంఖ్యాకులు రాష్ట్ర విభజన జరగాలని కోరుకున్నారని ఎవరూ త్రోసిపుచ్చజాలరని మాజీ మంత్రి ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడు అన్నారు.

సమగ్ర రాష్ట్రం కొనసాగడంలో వుండే ప్రయోజనాలను, ప్రస్తుత పరిస్థితులలో తెలుగు ప్రజలు సమైక్యంగా వుండవలసిన అగత్యాన్ని రెండు ప్రాంతాలవారికి వివరించవలసిన అవసరం ఎంతో వున్నట్టు తాను బలంగా విశ్వసిస్తున్నానని కూడా శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ప్రధాన సమస్యకు పరిష్కారం కనుగొనడానికిగాని, ఉభయ ప్రాంతాలలో కొందరిని చికాకుపరచుతున్న ఇతర అంశాలపై అంగీకారం కుదుర్చుకొనడానికి గాని మొదట ప్రశాంత పరిస్థితి ఏర్పడాలని ఆయన తెలియజేశారు.

రాష్ట్రపతి ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుడు, తదితర నాయకులను కలుసుకొని, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొనివున్న సంక్షోభ పరిస్థితిపై వారందరితో చర్చలు జరిపి శ్రీ రామచంద్రారెడ్డి విన్న సాయంత్రం ఢిల్లీనుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు.

వివిధ వర్గాలకు, అభిప్రాయాలకు ప్రాతినిధ్యం వహించే వారందరితో అరమరికలు లేకుండా సంభాషణలుజరిపి, అధిక సంఖ్యాకులకు ఆమోదయోగ్యంకాగలపరిష్కారాన్ని కనుగొనాలని ప్రధాని తదితర కేంద్ర నాయకులు అత్యుత్సాహ వున్నారనే గిట్టని అభిప్రాయం వారితో జరిపిన సమావేశాలలో తనకు కల్గిందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

అయితే, ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తులందరు ప్రశాంత పరిస్థితి ఏర్పడడానికి దోహదం చేయగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఎవరి అభిప్రాయాలు ఏమైనప్పటికీ ప్రజాప్రతినిధులమధ్య పరస్పర ద్వేషం, వైషమ్యం తగవని, దురదృష్టవశాత్తు కాంగ్రెసువాదులమధ్య అనారోగ్యకరంగా నడవడం కనిపిస్తున్నదని ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

అన్ని అభిప్రాయాలు గలవారు కలిసి చర్చించుకున్నసమయంలో సమస్యకు పరిష్కారం సులభతరం కాగలదనుట, ఈ పరిస్థితి కల్పించడానికి శక్తివంచన లేకుండా తాను కృషిచేయగలనని ఆయన వాగ్దానం చేశారు.

ప్రస్తుత సంక్షోభం తనకెంతో ఆవేదన. ఆందోళన కలుగజేస్తున్నదని, ఇది ఉద్యోగులను ఆర్థిక ప్రగతికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన విషయమని, ఈ దృష్టితో దీనికి పరిష్కారం కుదుర్చుకోవాలని ఆయన సూచించారు.

రాష్ట్ర భవిష్యత్తుపై వివిన్న అభిప్రాయాలు గల అన్ని వర్గాల నాయకులతో శ్రీ రామచంద్రారెడ్డి చర్చలు జరపనున్నట్టు కూడా ఆయన చెప్పారు.

27 వ తేదీన ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యవర్గం సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 24— రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలకుఢిల్లీ రావలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని అహ్వానాలను ఆమోదించే విషయమై నిర్ణయం గైకొనడానికి 27వ తేదీన ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి కార్యవర్గం సమావేశం కాగలదని నేదిక్కడ తెలియవచ్చింది.

శ్రీ జనిరెడ్డి, శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు, శ్రీ డి. మునిస్వామినాయుడు కొంతమంది సమావేశమై కార్యాచరణ సమితి కార్యవర్గం సమావేశం 27 వ తేదీన జరగాలని నిర్ణయం గైకొన్నట్టు తెలుస్తున్నది.

అయితే, ఈసమావేశం ఎక్కడ జరిగేదీ వెల్లడించలేదు.

శ్రీ యాదవ్ ప్రకటనపట్ల శ్రీ కృష్ణమూర్తినాయుడు విమర్శ

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో స్వార్థపరవర్గాలు, విదేశీశక్తులు కలవని ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ చేసిన ప్రకటనపట్ల శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు.

శ్రీ నాయుడు పత్రికలవారితో మాట్లాడుతూ, అట్టి ప్రకటనలు రాష్ట్రాన్నిఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం కనుగొనడానికి చర్చలు జరపడానికి తగు వాతావరణాన్ని కష్టపెంచడానికి తోడ్పడ జాలవని చెప్పారు.

శ్రీ బి. వి. కుమారుగిచే రిలే నిరాహారదీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 25— నిన్న ఇక్కడి అబిడ్స్ వద్ద రిలే నిరాహారదీక్షలు పారంభించిన ఆంధ్ర, తెలంగాణా వారితో ప్రత్యేక కాంధ్ర సంయుక్త కార్యాచరణసమితి అధ్యక్షులు (శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కుమారుడు శ్రీ బి. శేషారెడ్డి, సిటీకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ వి. మాధవరెడ్డి పైన పూర్వపక్షంగా విడిపోవాలనే ఆంధ్ర, తెలంగాణా సంఘం కార్యదర్శి శ్రీ కె. ఘనశ్యామ్‌రెడ్డి పారం కార్యదర్శి శ్రీ ఎం. ఓంకార్ ప్రభృతులు వున్నారు.

దీనాన్ని ప్రారంభించిన పారం అధ్యక్షులు శ్రీ ఎం. ఉన్నారెడ్డి బాబిని అభినందించారు.

పరశురామపంతులపురం బి. డి. ఓ. అరెస్టు

భద్రాచలం, ఫిబ్రవరి 25— పరశురామపంతులపురం మండల ఇన్చార్జి బి. డి. ఓ. శ్రీ పి. ఏ. ఘనశ్యామరావును ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు.

సమీపాన చెందిన గ్రామసేవకుడు ఇంటిలో గత 14 వ తేదీన ఆ సేవకుడి భార్యను అవమానపరచాలన్న ఉద్దేశంతో అయన దౌర్జన్యానికి ఒడిగట్టారన్న ఆరోపణపై పోలీసులు అతనిని అరెస్టు చేశారు. కేసు రిజిస్టరుచేసి విచారిస్తున్నారు. ఘనశ్యామరావును అయనను విడుదల చేశారు.

డిప్లమో హోల్డర్ల వేతనాల స్కేల్సు

రాష్ట్ర లైసెన్సియేట్స్ ఇంజనీర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ డి. బాపయ్య విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 25— ఆంధ్రప్రదేశ్ లైసెన్సియేట్ల ఇంజనీర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ డి. బాపయ్య ఈ క్రింది పత్రికా ప్రకటన చేశారు:

డిప్లమో హోల్డర్ల వేతనాల స్కేల్సుపై హైకోర్టు ఉత్తర్వును పురస్కరించుకొని ప్రస్తుత జూనియర్ ఇంజనీర్ల వేతనాలు పెంపుకు ఆ సంఘ కేంద్ర కార్యాచరణ సమితి కన్వీనర్ కోరారు. వారి కోర్కె న్యాయమైనది సమంజసమైనది.

వివిధ శాఖలలో పనిచేస్తున్న డిప్లమా హోల్డర్లు హోదాను "సబ్ డివిజనల్ ఆఫీసర్—నాన్ గెజిటెడ్"గా వ్యవహరించాలని రాష్ట్రావర్నరు సలహాదారుడైన శ్రీ హెచ్. పి. కరీన్‌కు విజ్ఞప్తిచేశారు.

ఎస్. ఎస్. సి. పరీక్షలు

ఏప్రిల్ చివరి వారంలో నిర్వహించనున్నట్టు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 25— ఎస్. ఎస్. సి. (పదవ తరగతి) పబ్లిక్ పరీక్షలను 1973 ఏప్రిల్ చివరివారంలో నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ప్రారంభించే తేదీని, వివరాలను తరువాత తెలియజేయడం జరుగుతుందని ప్రభుత్వ పరీక్షల డిప్యూటీ కమిషనర్ శ్రీ వై. వి. సుబ్బయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

సమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీవెంకటేశ్ 24 వ తేదీన న్యూయార్క్‌లో సమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్‌ను కలుసుకున్నారు.

దుర్మరణం

(1 వ పేజీ తరువాయి)

ఈ కాపుసారా ఉత్పత్తికి పేదుమోసిన కేంద్రం ఇక్కడినుంచి ప్రతిపూరికి పరకు చేదుతూ వుంటుంది. ఇది ప్రభుత్వానికి, అధికారులకు తెలుసు. అసెంబ్లీలోకూడా ఇంతకుముందు పెక్కుసార్లు ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. అయినా ఈ జాడ్యం నిర్మూలనకు గట్టి ప్రయత్నం జరిగినందున ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వ్యాపారం సజావుగానే సాగిపోతున్నది. ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వం తగు కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకున్నారు.

ఉస్మానియాలో శ్రీ వేదుల నరసింహారెడ్డి మృతి

సూర్యాపేటలో కాపు సారా సేవించిన ఫలితంగా, ప్రాణాపాయ స్థితిలో ఉస్మానియా అనుమతిలో చేర్చబడ్డ సూర్యాపేట మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ వేదుల నరసింహారెడ్డి నేటి సాయంత్రం మృతి చెందారని "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి తెలుపుతున్నారు.

గవర్నరు సంతాపం

సారా త్రాగినదనిపోయిన వారి పట్ల గవర్నరు తమ సంతాపం తెలియజేశారు.

లోలివారలు

సూర్యాపేటలోని ప్రభుత్వ సారా దుకాణాలన్నింటినీ అధికారులు మూసివేయించారు.

సారా త్రాగిన మరి 200 మంది స్థానిక ఆస్పత్రిలో బెడ్ పేషెంట్స్‌గా చికిత్స పొందారు.

పోలీసులు సారాదుకాణాల యజమానులు ముగ్గురిని అరెస్టు చేశారు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో వున్న కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీ జి. వెంకటస్వామి సూర్యాపేటలోని అధికారులకు ఫోనుచేసి అక్కడ పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అలాగే వారికి చేయవలసిన సహాయం గురించి హైదరాబాద్‌లోని ఎక్సైజ్‌శాఖాధికారులతో శ్రీ వెంకటస్వామి చర్చలు జరిపారు.

శ్రీ నాగభూషణ్ పట్నాయక్ విడుదలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— మరణశిక్ష పొంది ప్రస్తుతం విశాఖపట్నం జైలులో వున్న నక్సలైట్ నాయకుడు శ్రీ నాగభూషణం పట్నాయక్‌ను తక్షణం విడుదల చేయాలని, నక్సలైట్ ఖైదీల విడుదలకు, డిటెన్యూలకు ఏర్పాటైన ఆరితయకమిటీ విన్నకోరింది.

శ్రీ పట్నాయక్ పరిస్థితిపట్ల కమిటీ తీవ్ర విచారం వ్యక్తపరుస్తూ, విశాఖ జైలులో తగినన్ని వైద్య సదుపాయాలు లేవని దృష్టాన్ని కమిటీ అయనను అల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోనైనా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరింది.

ఆంధ్ర సంఘర్ష సమితి నాయకుల అరెస్టు

శ్రీ టి. రామాచార్యులు నిరసన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 25— ఆంధ్ర సంఘర్ష సమితి కన్వీనర్ శ్రీ తమిరిశ రామాచార్యులు ప్రకటన:

"రాష్ట్ర ఆంధ్రసంఘర్ష సమితి నాయకులు శ్రీయుతులు బాయన అప్పారావు, శ్రీదనమాహూర్జనంద్రరావు, శ్రీ పీరామారావేని సుబ్రహ్మణ్యేశ్వరావు, శ్రీ యస్. యస్. యస్. రెడ్డి, విజయవాడ న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ ప్రభృతులను అక్రమంగా అరెస్టు చేసినందుకు ఆయన నిరసన తెలియజేశారు.

ప్రభుత్వం ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని బలవరచడానికేకాక ప్రతిపక్షాలను అణచడానికే ఈ అరెస్టులు జరుగుతున్నాయని అన్నారు.

ఉద్యమసందర్భంలో అరెస్టయిన వారందరిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

'విద్యార్థులు తరగతులకు హాజరుకారు'

విజయవాడ, ఫిబ్రవరి 25— స్థానిక శాతవాహన కళాశాలకు చెందిన విద్యార్థి శ్రీ చలసాని సరేంద్ర ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఆంధ్ర విశ్వవిద్యాలయ అధ్యాపకులు, ఆంధ్ర లయోలాకళాశాల అధ్యాపకులు, విద్యార్థులను తరగతులకు హాజరుకావలెనని కోరడం తగదు.

ఉద్యమాన్ని ప్రారంభించిన విద్యార్థులు, ప్రత్యేకాంధ్ర వచ్చేవరకు పోరాడగలరు.

విద్యాసంవత్సరం రద్దు అవుతుందనే భయం అక్కరలేదని విజ్ఞప్తి చేస్తున్నాను."

మారుతీనగరంలో పతాకావిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 25— ఇక్కడి మారుతీనగరంలో స్టూడెంట్స్ యూనియన్ వారి ఆధ్వర్యాన 'నే ఆంధ్ర' పతాకాన్ని విన్న ఉద్యమం మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టరు ఉప్పులపాటి వెంకటరత్నం ఆవిష్కరించారు.

సభకు ఎస్. ఆర్. ఆర్., సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ శ్రీ మోహన్ కుమార్ అధ్యక్షత వహించారు.

శ్రీమతి బాసిరెడ్డి కోటేశ్వరి, విద్యార్థులు మహిళలు విరివిగా ఉద్యమంలో పాల్గొనవలసిన ని ఉద్బోధించారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు కూడా సభలో ఉపన్యసించారు.

కార్యక్రమం శ్రీ జ్యోతి అధ్యర్యాన జరిగినది శ్రీ సంగమేశ్వరరావు పంపిన సందేశాన్ని చదివారు.

'దుర్భిక్షనివారణకువీలుగా వెంటనే రాష్ట్ర విభజన'

ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరం కౌన్సిల్ విజ్ఞప్తి

రెండవ దశ కార్యక్రమం రూపకల్పనకు మార్చి ఆరవ తేదీన సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 25— రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ఇబ్బందులను, దుర్భిక్ష పరిస్థితిని నివారించేందుకు ప్రభుత్వము, ప్రజలు శక్తికొలది కృషి చేసేందుకు వీలుగా రాష్ట్ర విభజనను వెంటనే ప్రకటించవలసినదిగా నేదిక్కడ సమావేశమైన ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ ఫోరమ్ జనరల్ కౌన్సిల్ ప్రధాన మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి ఎంతో "గౌరవంతో" విజ్ఞప్తి చేసింది.

కౌన్సిల్ ఆమోదించిన ఒక తీర్మానం, పేదప్రజల ప్రాథమిక అవసరాలైన ఆహారం, వస్త్రాలు, ఇందనం, మంచినీరు వంటి నిత్యావసరాలవల్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని నిరసించింది.

"నివారికి రాష్ట్రపతి పాలనకూడా తన ఇతర నిరపాలనా బాధ్యతలనునిర్వహించుతూ రాష్ట్ర విభజనకు సాగుతున్న ప్రజాఉద్యమం గురించే ప్రధానంగా ఆందోళన చెందుతున్నదని, ఉన్న కొద్దిపాటు వనరులను పాలిచేస్తున్నదని, ప్రజల బాధలకు తక్కువ ప్రాధాన్యం యిస్తున్నదని ఆ తీర్మానం ఆందోళన వెలిబుచ్చింది.

ప్రత్యేక తెలంగాణా సాధనకు రెండవదశ కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25— ప్రత్యేక తెలంగాణా సాధనకు రెండవ దశ కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం తెలంగాణా కాంగ్రెసు ఫోరమ్ కార్యవర్గం మార్చి ఆరవ తేదీన సమావేశమౌతుంది.

తెలంగాణా కాంగ్రెసు పోరమ్ సాధారణ సమితి సమావేశం ఎడిక్కడ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగింది.

తెలంగాణాలో సత్యాగ్రహాలు, రిలే నిరాహారదీక్షలలో పాల్గొనేవారి జాబితాలను ఎయిడు చేయాలని వీరు నిర్ణయించారు.

ఈ మేరకు ఈ సమావేశం ఒక తీర్మానం చేసింది.

ఆందోళన రెండవ దశలో ఎం. పి. లు, లెజిస్లేటర్లు, జిల్లాపరిషత్తుల అధ్యక్షులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు ముందుగా జంటనగరాలలోను, జిల్లా, తాలూకా కేంద్ర పట్టణాలలోను నిత్యాగ్రహాలు చేయాలని ఈ కమిటీ పేర్కొన్నది. అయితే రెండవ దశ కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమయ్యేది నిర్ణయించలేదు. ఆ తేదీని కార్యవర్గం సమావేశంలో నిర్ణయించనున్నట్టు డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమం నెల రోజులపాటు జరుగుతుంది.

ఎన్.జి.ఓ. లకు అభినందనలు

ప్రత్యేక రాష్ట్రంకోసం సమ్మెచేస్తున్న ఎన్. జి. ఓలను అభినందిస్తూ ఈసమావేశం మరొక తీర్మానం చేసింది. ప్రత్యేకరాష్ట్రం ఏర్పడితే వారి పదవీవ్యవస్థ మెరుగుపడగలదని వారు ఆశిస్తున్నారని అలాగే ప్రత్యేకరాష్ట్రం ఏర్పడినప్పుడు వారికి తగు సౌకర్యాలు కల్పించవలసి వుంటుందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజనకు వీలుగా రాష్ట్రపతి ప్రమాణానికి సవరణలు ప్రతిపాదించిన ఎం. పి.లను అభినందిస్తూ మరొక తీర్మానం చేశారు.

విభజనను బలపరచే ఆంధ్ర ప్రాంతం ఎం. పిలు, ఇతర ఎం. పిల సహకారాన్ని తీసుకొనాలని మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

తెలంగాణాలో కరవు పరిస్థితి

తెలంగాణా ప్రాంతంలో కరవు పరిస్థితి పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ మరొక తీర్మానం చేశారు.

తెలంగాణా కరవుప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను ప్రభుత్వం ఎట్టి కారణం లేకుండా వాయిదా వేయడం శోచనీయమని వారు పేర్కొన్నారు. తెలంగాణా ప్రాంతాన్ని కరవుప్రాంతంగా ప్రకటించాలని ఈ సమితి కోరింది.

ఈ సమావేశానికి 200 మంది ప్రతినిధులు హాజరయినారని తెలంగాణా కాంగ్రెసు ఫోరమ్ ప్రతినిధి చెప్పారు. వీరిలో నలుగురు ఎం. పి.లు. ఇండిపెండెంట్లతో సహా 40 మంది లెజిస్లేటర్లు, ఏడుగురు జిల్లా పరిషత్తు అధ్యక్షులు హాజరైనారు.

ప్రత్యేక తెలంగాణాను బలపడుతున్న ప్రస్తుతి అవిశ్వాస కారణాలవల్ల కరీంనగర్ జిల్లా పరిషత్తు చైర్మన్ హోదా కాలేకపోయారు. కాగా ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు చైర్మన్ సమైక్యవాది.

నిర్మాణాత్మక అంతర్జాతీయ మహాసభకు పన్నాహాలు చేయడానికి అమెరికా పరిశోధన మంత్రి విలియమ్ రాబర్ట్స్ 25వ తేదీన పారిస్ వచ్చారు.

"ఉద్యమం ఉధృత రూపం ధరించాలి"

చీరాల సభలో శ్రీ మాదాల జానకిరామ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఫిబ్రవరి 25— "ఇందిరా గాంధి గద్దె దిగిపోతానంటే దాని అర్థం రాష్ట్రం ఇవ్వననే. కాంగ్రెసువారివల్ల రాష్ట్ర ఉద్యమానికి అపకారం జరగకుండా మనం జాగ్రత్త పడాలి. శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని ఎవ్వరూ అనుమానించవలసిన పనిలేదు. మిగతా కొందరు మాజీమంత్రులు ఢిల్లీకి వెళ్ళడం బి.వి.కి ఇష్టంలేదు. వారి సంగతి తేల్చుకోవాలి. అవిశ్వాసమొన్నరాత్రి ఆంధ్రదేశ కేంద్రాధ్యక్షుడు శ్రీ మాదాల జానకిరామ్ ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ కాంగ్రెసు నాయకులను, పోలీసులను హెచ్చరించారు.

స్థానిక ఆంధ్రదేశ ఏర్పాటుచేసిన ఈ సభకు శ్రీ ఆర్. హెచ్. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఒంగోలు ఎ. వి. ఎం. కాలేజీ లెక్చరర్ కుమారి వి. సుకన్య మాట్లాడుతూ, ఇందిరా గాంధీ ఆంధ్రుల పట్ల జరుపుతున్న దౌర్జన్యకాండ, చిన్నచూపు మరెవ్వరిమీద చూపలేదన్నారు.

ప్రకాశం జిల్లా ఆంధ్రసేన మహిళా విభాగం అధ్యక్షురాలు కుమారి ఎం. పద్మ తన పాటలతో ప్రజలను ఉత్తేజపరుస్తూ, విద్యార్థులు, విద్యార్థినులు రాష్ట్రం రాకుండా స్కూళ్ళకు వెళ్ళరన్నారు.

ఆంధ్ర ప్రజలలో ఆందోళన ఉధృత రూపం దాల్చాలని శ్రీ జానకిరామ్ కోరారు.

పన్నుల నిరాకరణ ఉద్యమానికి చీరాలదే పునాదిరాయని ప్రపంచ చరిత్రలో ఇలాంటి ఉద్యమం ఎప్పుడూ జరగలేదని ఆయన చెప్పారు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, శ్రీ కె. ఎస్. రాజు, శ్రీ ఎం. వి. పరసింహం, శ్రీ కె. సాంబశివరాజు, కుమారి విజయశ్రీ, కుమారి విజయలక్ష్మి కూడా మాట్లాడారు.

మార్క్సిస్టు పార్టీపై కేంద్రహోంమంత్రి ఆరోపణ

పార్టీ రాష్ట్రనాయకుల విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 25— మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ

గోధుమ టోకు వ్యాపారం ప్రభుత్వంచే స్వాధీనం

నిర్ణయానికి ముఖ్యమంత్రుల సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— ప్రస్తుత రాబీపంట కాలం నుంచి గోధుమలలో ప్రయివేట్ టోకు వ్యాపారాన్ని రద్దుచేయాలన్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించినట్టు తెలుస్తున్నది.

గోధుమ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి సంబంధించిన పథకాన్ని వీరు ఆమోదించారు.

పథకం అమలు గురించి వివరాలు రూపొందించడానికి ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్ ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కూడా హాజరయారు.

ఈ పథకం అమలులో పూర్తిగా సహకరించగలమని ముఖ్యమంత్రులు హామీ నిచ్చారు.

అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్‌రాయ్ మాత్రం ఆహార కార్పొరేషన్ పనిచేస్తున్నతీరునువిమర్శించారు కార్పొరేషన్ పనిచేసే విధానాన్ని మెరుగు పరచకపోతే కొత్త పథకం విజయవంతం కాబోదని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమ అమలుకు స్వాగతపరచడంతో పోరాడవలసి వున్నదని శ్రీ రాయ్ అన్నారు సంఘ వ్యతిరేక శక్తులలో పోరాడడానికి అంతరంగిక భద్రతా చట్టాన్ని వినియోగించడానికి కాను వ్యక్తిగతంగా సుముఖంగా వున్నట్లు ఆయన చెప్పారు. తమ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వందల మంది వర్తకులను జైలుకు పంపింది. ఫలితంగా గోధుమ ధరలు బాగా తగ్గిపోయాయని ఆయన అన్నారు.

రాష్ట్రాల బాధ్యత

ధాన్యం పేకరణ, పంపిణీకూడా చేయవలసి వున్నందున ఈ పథకం ఫలితంగా రాష్ట్రాలకు మరింత బాధ్యత పెడుగుతున్నదని శ్రీమతి గాంధి సమావేశంలో చెప్పారు. ఈ బాధ్యతా నిర్వహణలో విఫలంచెందిన ఎడలో తీవ్రమైన ఆర్థిక, రాజకీయ పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని ఆమె చెప్పారు.

ఆహార పరిస్థితిని పరిశీలించడంలో కేంద్రం, రాష్ట్రాల మధ్యపూర్తి సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు.

ఐరోప్ వంటల కొరతవల్ల క్లిష్టమైన పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇది అధిగమించలేని పరిస్థితి ఏమికాదని ఆమె వివరించారు.

టోకు వ్యాపారం స్వాధీనం తర్వాత వాణిజ్య వ్యవస్థలో ప్రధానమైన మార్పు అని ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్ అన్నారు.

సమావేశం అంగీకరించిన పథకం ప్రకారం ఆహారకార్పొరేషన్‌రాష్ట్రప్రభుత్వ సంస్థలుసహకారసంఘాలుగోదుమనుఉత్పత్తి దారులనుంచి నేరుగా సేకరిస్తారు. సేకరించిన నిలవలను చౌకదుకాణాలకు మాత్రమే సప్లయిచేస్తారు. ప్రయివేట్ చిల్లరవర్తకులు తమ వ్యాపారాన్ని మామూలుగానే కొనసాగించవచ్చు వారు తమ సప్లయిలను ఉత్పత్తిదారుల నుంచి నేరుగా తీసుకుంటారు.

వినియోగదారులు, ఉత్పత్తిదారులనుంచి పరిమిత పరిమాణంలో నేరుగా కొనడానికి అనుమతిస్తారు.

ప్రతి రాష్ట్రం ఒక ప్రత్యేక గోధుమ మండలం చేయాలన్న సూచనకు సమావేశంలో సుముఖత వ్యక్తం చేశారు.

ఉత్పత్తి దారులు తమ నిల్వలను ప్రభుత్వ సంస్థలకే అమ్మేటట్లు ప్రోత్సహించడానికి గోదుమ, బియ్యం ప్రొక్యూర్‌మెంటు ధరలను హెచ్చించాలని వలువురు ముఖ్యమంత్రులు సూచించినట్టుతెలుస్తున్నది.

సమ్మె కొనసాగింపుకు పశ్చిమగోదావరి జిల్లా టీచర్ల నిర్ణయం

ఏలూరు, ఫిబ్రవరి 24— ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీకి చెందిన పశ్చిమగోదావరి జిల్లా శాఖ నిన్న శ్రీ డి. కామేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై జిల్లాలో ఉపాధ్యాయుల సమ్మె పరిస్థితిని సమీక్షించింది.

జిల్లా కలెక్టర్ ఎట్టి ఉత్తర్వులు జారీ చేసినా దానితో నిమిత్తం లేకుండా సమ్మె కొనసాగించాలని ఈ కమిటీ తీర్మానించింది.

సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులను అభినందిస్తూ, సమ్మెను కొనసాగించవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ ఈ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీ కార్యదర్శి శ్రీ సి. ప్రభాకరరావు పాల్గొన్నారు.

సమ్మె పాడిగింపుకు గుంటూరు జిల్లా ఉపాధ్యాయుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" వరిలేఖ)

గుంటూరు, ఫిబ్రవరి 24— జిల్లాలోని అన్ని ప్రాథమిక, సెకండరీ విద్యాలయాలలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ రోజు గుంటూరు హిందూ కళాశాలలో సమావేశమై ఈ నెల 25వ తేదీతో ముగియనున్న జిల్లా ఉపాధ్యాయ సమ్మెను మార్చి ఏడవ తేదీవరకు కొనసాగించాలని, మార్చి ఆయిదవ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు గుంటూరు హిందూకళాశాలలో తిరిగి సమావేశంమై సమ్మె పరిస్థితిని సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్టు ఆంధ్ర టీచర్స్ యూనియన్ కమిటీ అధ్యక్షులు శ్రీ పిళ్లారామిరెడ్డి, ఆంధ్ర టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యు. వి. సేషాచారి ఆంధ్ర నాన్‌టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. ఉమామహేశ్వరరావులు సంయుక్తంగా ఒక ప్రకటనచేశారు.

రైల్వే వాచ్‌మన్‌పై ఆందోళనకారుల దాడి

గొల్లప్రోలు-పిఠాపురం స్టేషన్ల మధ్య

విజయవాడ, ఫిబ్రవరి 24— ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు 20 మంది నిన్న రాత్రి గొల్లప్రోలు, పిఠాపురం మధ్య నైట్ పెట్రోల్ వాచ్‌మెన్‌పై దాడిజరిపినట్టు వే టిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఆందోళనకారులు అరవని చేతిలోగల సిగ్నల్ లైటును ధ్వంసం చేశారని, అదు దెబ్బతట్టాను లాక్కురని, ఇక్కడికి డివిజనల్ కార్యాలయానికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ప్రస్తుతం గడగ్‌నుంచి నంద్యాల వరకు నడుస్తున్న ప్యాసింజరు రైలు నేటినుంచి గుంటూరువరకు నడుస్తుంది.

తణుకులో బాంబుల తయారీ సామగ్రి పట్టివేత

అనుమానంపై ఇద్దరి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24— పశ్చిమగోదావరి జిల్లా తణుకులోని ఒక నక్సలైట్ రహస్య స్థావరంలో వారు బాంబులుతయారుచేసే కెమికల్స్, ఇతర దస్తావేజు పోలీసులు ఒక్క స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ విషయం నేడిక్కడ అధికార ప్రకటనలో వెల్లడైంది.

ఈ స్థావరం శ్రీరాములు అనే వ్యక్తిదని తెలుస్తున్నది.

వర్గీకృత ప్రకటన

నిర్యాణము

ది. 17-2-73 న నా తండ్రి దుబలుంచిలి బ్రహ్మయ్యగారు స్వర్గస్థులైరి. 1-3-73 న మావద్దలో R. K. C. కాలనీలోని నా గృహమందు పెద్దకర్మ జరుగును. గౌన తెలియజేయదగినది. కుమారుడు 25-2-73. యలమంచిలి కుటుంబరావు

తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోరుతూ సామూహిక రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న మహిళలు

"విద్యా సంస్థల నిరవధిక సమ్మె వాంఛనీయం కాదు"

శ్రీ వి. వి. కృష్ణారావు, శ్రీ కె. కేశవరావు ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి24— విద్యార్థులు ఉపాధ్యాయులు త్వరలో తమ విద్యాసంస్థలకు వెళ్ళకపోతే విద్యారంగవత్సరం రద్దయ్యే ప్రమాదం వుందని విజయవాడకు చెందిన ప్రముఖ అధ్యాపకులు శ్రీ వి. వి. కృష్ణారావు, శ్రీ కె. కేశవరావు నేడొక సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు.

వారి ప్రకటన ఈ క్రింది విధంగా వుంది:

"నాలుగు నెలలుగా సాగుతున్న ఆంధ్రోద్యమం దేశంలోనూ, వెలుపలా అనేకుల దృష్టిని ఆకర్షించింది. ఆంధ్రప్రదేశ్ విభజనకు, సమైక్యతకు అనుకూలంగా ప్రజా నీకం అభిప్రాయాలు స్థిరపడ్డాయి. కొందరు రాజకీయ నాయకులు సమస్యా పరిష్కారానికి కేంద్రంలో సంప్రతింపులకు దిగనున్నారు. పరిణామ పరిష్కారానికి కృషి చేయవలసిన బాధ్యత, అన్ని విషయాలపై ఆంధ్ర ప్రజల తీవ్ర అభిప్రాయాలను ఎరిగిన రాజకీయ నాయకులదే. ఈ సమస్య తలెత్తడానికి కారణం వారే. కనుక ప్రజలందరి బాగోగుల దృష్ట్యా దీన్ని వారే పరిష్కరించవలసి వుంటుంది. కేంద్ర నాయకులు ఈ ఆందోళనకు దారితీసిన పరిస్థితులను ఇప్పటికి పరిగణనలోకి తీసుకుని తమ నిర్ణయాలను మార్చుకోవలసి వుంటుంది. వారు, ఆంధ్రుల న్యాయసమ్మతమైన కోర్కెలను త్రోసిరాజనజాలరు.

"విద్యార్థులు ఈ ఆందోళనలో పాల్గొనడం తమ చదువులకు చేటుగా, వారి భవిష్యత్తును గురించి ఆలోచించవలసిన సమయం అవన్నమైంది. వారు త్వరలో కళాశాలలకు, పాఠశాలలకు తిరిగి వెళ్ళకపోతే విద్యాసంవత్సరం వృథా అయ్యే ప్రమాదం వుంది. ఇతర రాష్ట్రాల విద్యా సంస్థలలో పై చదువులకు ప్రవేశాన్ని కోల్పోగలరు. పరిమితంగా వున్న ఉద్యోగావకాశాలకు కూడా వీళ్ళు పనులుకోలేని వుంటుంది.

"ఉద్యమంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులు వారి విద్యా విషయిక కర్తవ్యాలను గురించి ఆలోచించవలసిందని మా మనవి. విద్యా సంస్థలు తెరిస్తే నిరవధిక సమ్మెకు కొనసాగించదలచడం ప్రస్తుత పరిస్థితులలో వాంఛనీయం కాదు. చివరకు విద్యార్థులు, విద్యా విధానం దీర్ఘకాలిక ప్రయోజనాలను విస్మరించినారనే నిందకు వారు గురి కాగలరు.

"కాగా అందరు విద్యార్థులు, ఉపాధ్యాయ సంస్థలు వెంటనే సమావేశమై వారి వారి సాధారణ కార్యకలాపాలకు తిరిగి వెళ్లాలని తీర్మానించడం అవసరం. పాఠశాలకారులు, విద్యాసంస్థల విద్యార్థులు మార్చిఆయిదవ తేదీనాటికైనా అన్ని విద్యాసంస్థలు తిరిగి ఏవి ప్రారంభించే ఏర్పాట్లు చేయాలి. ఆంధ్ర ప్రాంతంలోని విశ్వవిద్యాలయాలు, ఇంటర్మీడియెట్ బోర్డు, ఎస్. ఎస్. సి. బోర్డు వారు నిర్వహించే పరీక్షలకు నిలబడలేక తగ్గిందవలసి ఉంటుంది. జూన్ మధ్యకాలానికి వివిధ తరగతులకు బోధన ముగియడానికి వీలుగా వారు చేసిన మార్పులు పత్రికల అన్ని విద్యాసంస్థలకు తెలియచేయాలి. రెండువారాల విరామం ఇచ్చి పరీక్షలను నిర్వహించాల్సి వుంటుంది. పరీక్షలను త్వరగా ప్రకటించడానికి వీలుగా, కొన్ని కేంద్రాలలో పరీక్ష పత్రాలను దిద్దే ఏర్పాట్లు చేయాలి. ప్రాక్టికల్ పరీక్షలను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే వారి వారి కళాశాలల్లో జరపడానికి అనుమతించాలి."

ఆంధ్రప్రాంతం యూనివర్సిటీల విద్యార్థి సంఘాలు

తరగతులకు హాజరయ్యే విషయం చర్చించేందుకు సమావేశమనాలని విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 24— విద్యార్థులు తమ విద్యాసంస్థలకు తిరిగి హాజరయ్యే సమస్యపై నిర్ణయం తీసుకునే నిమిత్తం విద్యార్థుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని ఆంధ్ర ప్రాంతంవారికి ఇద్దరు విద్యార్థి నాయకులు విజ్ఞప్తి చేశారు.

పిటనే తరగతులకు హాజరు కావలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపాల్ (ప్రొఫెసరు ని.ఎస్.మూర్తి చేసిన విజ్ఞప్తినివారు ప్రస్తావిస్తూ, ఆంధ్ర, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాల విద్యార్థిసంఘాలు తక్షణం సమావేశమై ఈ విజ్ఞప్తిని గురించి చర్చించాలని, విద్యా సంవత్సరం రద్దు కాకుండా భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని వారన్నారు.

ప్రకటనపై శ్రీ ఎ.ఎస్. దివాకర్, శ్రీ ఎస్. ఇ. శేఖర్ సంతకాలు చేశారు.

"కాంగ్రెసువారు వైదొలగినా ఉద్యమం ఆగబోదు"

బందరు సభలో శ్రీ జూపూడి స్పష్టీకరణ

బందరు, ఫిబ్రవరి 24— ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం నుంచి కాంగ్రెసువాదులు వైదొలగితే ఉద్యమ సారథ్యం తాము వహించగలమని అఖిలభారత జన సంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ రాత్రి ఇక్కడ జరిగిన గొప్ప బహిరంగసభలో హెచ్చరించారు.

పట్టణ విద్యార్థి ఐక్య కార్యాచరణసమితి ఆధ్వర్యంలో కోనేరు సెంటరులో జరిగిన బహిరంగసభకు విద్యార్థి సంఘం నాయకుడు శ్రీ విన్నకోట వెంకటకృష్ణారావు అధ్యక్షత వహిస్తూ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఎట్టి పరిస్థితిలోనూ ఢిల్లీ వెళ్ళకూడదని, అలా అయిన వెడితే విద్యార్థిలోకం సహించి ఊరుకోదని హెచ్చరించారు.

తొలుత కృష్ణాజిల్లా వాణిజ్య సుందరి అధ్యక్షుడు శ్రీ మునుమూరి జగన్నాథరావు ప్రసంగం చెప్పారు.

శ్రీ జూపూడి ప్రసంగిస్తూ, ప్రత్యేక రాష్ట్రం కావాలని అన్ని పార్టీలవారు ఉద్యమం ప్రారంభించాలని తీర్మానాలు చేశాయని. కాంగ్రెసు పార్టీ మాత్రం సమైక్యం కోరిన తీర్మానం చేయలేదని. ప్రత్యేకరాష్ట్రం కాంక్షించిన కొందరు కాంగ్రెసు వాదులు తమ మంత్రి పదవులకు రాజీనామాలు ఇచ్చి ఉద్యమంలో చేరారని ఈ విషయంలో కాంగ్రెసు వాదులతో సంప్రతింపులు జరపవలసిన అవసరం, ఢిల్లీ వెళ్ళవలసిన అగత్యం వారికి లేదని స్పష్టం చేశారు.

ప్రత్యేక రాష్ట్రం కావాలని తీర్మానించుకొని ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ పార్టీలు తమ నాయకులతో సంప్రతింపులు జరపడం జాతీయ స్థాయిలో తమ పార్టీలతో చర్చలు జరపడం ప్రతిపక్షాలకు చెల్లుబడి అవుతుంది కాని తీర్మానం చేయని కాంగ్రెసు పార్టీతో సంప్రతింపులు జరపడమనేది, ఢిల్లీ వెళ్ళడం అనేది కూడనివని అని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి దోహదం చేస్తామని మంత్రి పదవులకు పార్టీలకు రాజీనామాచేసిన కొందరుకాంగ్రెస్ వాదులు వైదొలగులో వచ్చిన మార్పులకు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి నేను ప్రధాన మంత్రి పదవినుంచి పోతానని చెబుతున్నారని. అమె లక్షణం అ పదవి నుంచి వైదొంగిపోలేక అనేక భీషణ సమస్యలు పరిష్కరింపబడితాయని ఆయన అన్నారు.

తనకు ఆంధ్రలో జరిగే ఉద్యమం ఏమీ తెలియదని ప్రకటనలు చేస్తున్నారని. కాంగ్రెసు ఆంధ్ర పార్లమెంటు సభ్యులు. సి. పి. ఐ డిపార్టుమెంటు అమె దృష్టికి తీసుకరాలేదా? అని ప్రశ్నించారు. తెలిసి నాటకమాడుతుంటే శ్రీమతి ఇందిరా గాంధి ప్రపంచ స్థాయి దొంగ అని మనం పిలువవచ్చునని శ్రీ జూపూడి విమర్శించారు.

ఇంకా ఈ సభలో శ్రీ ఏమిడ ముక్కల వెంకట రామారావు, టి. రామాచారి, వేదాంతం కృష్ణమూర్తి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

శ్రీ పెయ్యేటి సీతారామ్ ప్రకటన

ఏర్పాటు నాయకుడు శ్రీ పెయ్యేటి సీతారామ్ ఒక ప్రకటనచేస్తూ, ఈ ఉద్యమం రాజకీయనాయకులు తమ స్వార్థంకోసం వినియోగించుకుని చెన్నుపోటు పొడుచున్నారని. విద్యార్థిలోకం ఈ విషయంలో అప్రమత్తంగా వుండాలని కోరారు.

50 మంది ఉద్యమకారుల అరెస్టు

గుంటూరు, చిత్తూరులలో

హైదరాబాద్, ఫిబ్రవరి 24— పికెటింగులు జరుపుతున్నందుకు పోలీసులు నిన్న మొత్తం 50 మంది ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులను అరెస్టు చేశారని వే డిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

వీరిలో 28 మంది గుంటూరులో హెడ్ పోస్టాఫీసువద్ద పికెటింగ్‌జరుపుతున్నందుకు. మిగిలిన 22 మంది చిత్తూరులో నిషేధపుటుత్తర్వులు ఉల్లంఘించిన నేరానికి అధికారులను భయపెడుతున్నందుకు అరెస్టయ్యారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

టక్కు ప్రమాదంపై విచారణకు ఉత్తర్వు

విజయవాడలో

విజయవాడ, ఫిబ్రవరి 24— స్థానిక రింగ్‌రోడ్‌పై జరిగిన మిలిటరీ ట్రక్కు ప్రమాదంలో శ్రీ వి. సూర్యనారాయణ, శ్రీ జి. వెంకయ్యలకు గాయాలు తగిలిన పరిస్థితులపై విచారణకు సైనిక అధికారులు ఉత్తర్వు చేసినట్టు కృష్ణా జిల్లా కలెక్టరు ప్రకటించారు.

"ప్రధానితో సంభాషణలపై శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రకటన ఆత్మవంచన"

—శ్రీ సి.వి.కె. రావు నిశిత విమర్శ

కాకినాడ, ఫిబ్రవరి 25— ఢిల్లీలో ప్రధానితో తాము జరిపిన చర్చలు సత్ఫలితాలను ఇచ్చినట్టు మాజీమంత్రి శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తినాయుడు చేసిన ప్రకటన ఆత్మవంచనతప్ప మరేమికాదని శాసనసభ్యుడు శ్రీ సి. వి. కె. రావు విమర్శించారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రకటనను విమర్శిస్తూ ఆయన ఇలా పేర్కొన్నారు:

"ఆ సత్ఫలితాలు ఏమిటి? అది మాజీ కాంగ్రెసు నాయకులకు, ప్రధానికి మధ్య రహస్యమా? మరింతగా చర్చలు జరిపే విషయమైన తాము చర్చించామని చెప్పడం దురదృష్టం. మూడు కోట్ల ఆంధ్రులు జీవన్మరణ పోరాటం జరుపుతుండగా ఇటువంటి వ్యర్థ ప్రయత్నాలను విలువివేయడం మంచిదిని, ప్రతివిత్యమూ సి. ఆర్. సి. కాల్పులు, లారీవర్షాలు ఒకవైపున, నాయకుల అరెస్టులు, దమన నీతి మరొకవైపున కొనసాగుతుండగా పోలీసు కాల్పులలో 300 మంది మరణించగా, ప్రత్యేక రాష్ట్ర సాధనసహనం, ప్రభుత్వ అణచివేతల విధ్వంసం దగ్గర మ్మనమని ఏ ఆందోళనకారుడు విశ్వసించడంలేదు.

"హింస, ప్రభుత్వ అణచివేత విధ్వంసం, ప్రభుత్వ దమనవిధానికి మాత్రమే తోడ్పడగలదని మేము బాలాసాక్షి హెచ్చరించాము. ఈ ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేయడానికి ఏమైనాసరే. విచ్ఛిన్నకర శక్తులను వినియోగిస్తున్నది.

"తమ హక్కులకోసం ప్రజలు జరిపిన పోరాటంలో ఆంధ్ర ఉద్యమం మహత్తర మైన శాంతి ఉద్యమమని నేను అభిప్రాయపడుతున్నాను. ఇటువంటి ఉద్యమం చెళ్ళ చరిత్రలో మున్నెన్నడూ జరిగలేదు.

"ఈ పోరాటం కేవలం ప్రత్యేక రాష్ట్రానికి మాత్రమే కాదు. ప్రజలకు మంచి జీవితాన్ని ప్రసాదించాలన్న లక్ష్యంకూడా వుంది. అలా కానిపక్షంలో ప్రజల త్యాగాలు వ్యర్థం కాలవు.

"రాష్ట్రపతి విధానమను కోరే లెజిస్లేచర్లందరూ సమైక్యంగా ఢిల్లీ వెళ్ళి ధర్నా జరపాలి. ఈ విషయంలో జాప్యం చేయడం మంచిదికాదు."

జర్నలిస్టులకు మూడవ వేతన నిర్ణాయక సంఘం

సమాఖ్య ప్రతినిధుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— జర్నలిస్టుల కోసం మూడవ వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.

దైనందిన ఒప్పందాలకు ఉద్యోగులతో చర్చలు జరపవలసిందిగా, యజమానులపై ప్రభుత్వం వలుకుబడి వినియోగించాలని అఖిలభారత వార్తాపత్రికల ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు సూచించారు.

ఈ రెండు సమాఖ్యల ప్రతినిధులు నేడు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డితో చర్చలు జరిపారు.

లండన్ కాల్పులలో చనిపోయిన ఇద్దరి పాక్ యువకుల శవాలు

పాకిస్తాన్‌కు తీసుకు పోవచ్చునని కోర్టు నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 24— ఇక్కడ ఇండియన్ హైకమిషన్ కార్యాలయంపై దాడిజరిపిన ముగ్గురు పాకిస్తానీ యువకుల లో పోలీసు కాల్పుల ఫలితంగా చనిపోయిన ఇద్దరి శవాలను ఖననం చేసేందుకు పాకిస్తాన్‌కు తీసుకువెళ్ళవచ్చునని ఈ వివాదమైన విచారణ జరుపుతున్న కార్నర్స్ కోర్టు నిన్న నిర్ణయించింది.

మరొక యువకుడు (15 ఏండ్లు) మొన్న బాల నేరస్థుల కోర్టుకు హాజరైనాడు. వారం రోజులపాటు అండర్ కస్టడీలో వుండాలని కోర్టు ఆదేశించింది

శ్రీ జొన్నలగడ్డ అరెస్టుకు నిరసనగా ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 24— పట్టణ కార్యాచరణ సంఘమువారి ఆధ్వర్యాన శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్య అరెస్టుకు నిరసనగా పట్టణంలో పలు సంస్థలచే ఘనమైన 5000 మంది శ్రీ. వుదుపులతో. అరెస్టు అయిన ఉద్యమకారులను రాజకీయపైదీలుగా గుర్తించాలని అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరంటూ వివాదాలతో పీడిబ్బు డి (గ్రౌండ్సు నుంచి మధ్యాహ్నం మూడుగంటలకు బయలుదేరి తాలూకా ఆఫీసులో వజ్రజెలువరకు పాగినది. అక్కడ ఇరువది నిమిషాలు "రామలింగయ్య" జిందాబాద్ అంటూ వినాదాలు చేశారు ఈ ఊరేగింపుకు కార్యాచరణ సంఘం తరపున డాక్టర్ ఎమ్. డి. రామారావు దివ్వెల పెచ్చెయ్యా (అడ్వొకేట్) నాయకత్వం వహించారు.

ఒకటవటౌన్‌నుంచిసాగినఊరేగింపులో ఆంధ్ర ప్రజావాహిని, సేవాదళం, శాంతి సేన, భగత్‌సింగ్ సేవాదళం, ముస్లిం అసోసియేషన్, ఆంధ్ర ప్రజావాహిని మహిళా విభాగంవారు పాల్గొన్నారు.

శ్రీమతి కోకా రత్నమాలారావు, ముళ్ళపూడి కామేశ్వరమ్మ, అమ్మాజీ మహిళలకు నాయకత్వం వహించారు.

బందరులో కిరోసిన్ అమ్మకం

బందరు, ఫిబ్రవరి 25—స్థానిక గాయత్రీ అయిల్ కంపెనీ వచ్చిన ఎనిమిది వేల లీటర్ల కిర్సనాయిలు ప్రజల అవసరం తీర్చడానికి పోలీసుల సహాయంతో తాలూకా ఆఫీసు ప్రాంగణంలో లీడుకు 70 పైసలకు వేలాది మంది ప్రజలకు అందచేశారు

కంపెనీలోవున్న మరొక వెయ్యి లీటర్ల కిరసనాయిలు స్టాకును కూడా ప్రజలకు వంచిపెట్టడం జరిగినది.

ప్రత్యేకాంధ్ర ఏర్పడగానే భూసంస్కరణల బిల్లు

తిరుపతి సభలో శ్రీనివాసులురెడ్డి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఫిబ్రవరి 25— ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడిన వెంటనే ఎటువంటి విలంబన లేకుండా భూసంస్కరణబిల్లు ప్రవేశపెట్టడానికి ప్రతి ఒక్కరూ తప్పకుండా కృషిచేస్తారని శాసనసభ్యుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇక్కడ ఎస్. జి. ఓ. లను యువజనులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పేర్కొన్నాడు.

ఈ నెల 27 వ తేదీన ఆంధ్రను గురించి ప్రధాని ఏదోకొంత చెప్పి అవకాశం వున్నందువల్ల ఈ మూడు రోజులు, ఎటువంటి ప్రాణనష్టం లేకుండా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఆయన చెప్పాడు.

చిత్తూరు జిల్లా తప్ప రాయలసీమలోని అన్ని జిల్లాలనుంచి ఎస్. జి. ఓ. నాయకులు అరెస్టు అయ్యారని, జైళ్ళు ఇంకా ఖాళీగా వున్నాయని, వాటిని నింపాలని, ప్రభుత్వం కొత్త జైళ్ళకోసం వెతకాలని శ్రీ శ్రీనివాసులురెడ్డి చెప్పాడు

నాయకత్వం విషయంలో వివాదం ఏదీ లేదని, ప్రధాని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటిస్తే అమె అభ్యర్థిగానే ఆంధ్రులు తమ ముఖ్యమంత్రిగా సంతోషంగా అంగీకరిస్తారని శ్రీ రెడ్డి అన్నారు.

విద్యార్థులు కళాశాలకు వెళ్ళాలని ఆదేశంగా చెయవలసిందని రాజకీయ వాదులు కుట్ర చారికి సలహా ఇవ్వాలని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పండితేలు పద్మశ్రీ శ్రీ బలరామిరెడ్డి చేసిన సూచనను వ్యతిరేకిస్తూ శ్రీ శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు ఉద్యమానికి వెన్నెముకలని, ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడేవరకు వారు స్కూళ్ళకు, కాలేజీలకు హాజరుకారాదని చెప్పారు.

విద్యాసంవత్సరాన్ని గురించి మాట్లాడుతూ, విద్యా సంవత్సరం రద్దుకాకుండా పరీక్ష జరిపేటట్టు చూడడంలో లెజిస్లేటర్లు కూడా బాధ్యత వహిస్తారని ఆయన హామీ ఇచ్చారు.

శాసనమండలి సభ్యుడు. మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. ఎస్. గురవారెడ్డి మాట్లాడుతూ, వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మొదట ఉద్యమం ప్రారంభమైందని. మనం లక్ష్యపెట్టకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని పొందగలమని చెప్పారు.

శ్రీ కొండా వెంకటప్ప చౌదరి ఎస్. జి. ఓ. లకు పది జోనల్ నియోగాన్ని విరాళంగా ఇచ్చారు. శ్రీ చౌదరి కొడాన్యాన్ని ప్రకటిస్తూ శ్రీ శ్రీనివాసులురెడ్డి ఉద్యమానికి వెన్నెముకలైన ఎస్. జి. ఓ. లకు మిగిలిన ప్రజలు కూడా సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు ఎం. ఎస్. శ్రీనివాసులు, టి. శ్రీనివాసన్, ఎం. నరసింహారెడ్డి, బి. సుందరం ఈ సందర్భంగా ప్రసంగించారు. ఎస్ జి. ఓ. అధ్యక్షుడు శ్రీ సి. శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధుని కృషి

87 సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధుడు శ్రీ కొట్టాల రామిరెడ్డి తన ఇంటిని ఉద్యమ పేదిని తిరుపతిలోనూ, విద్రాహారాలు లేకుండా ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి కృషి చేస్తున్నారు.

నల్గొండలో ఉపాధ్యాయుల నిరాహారదీక్ష

ప్రత్యేక తెలంగాణానుకోరుతూ

నల్గొండ, ఫిబ్రవరి 25— ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో భాగంగా తెలంగాణా ఉపాధ్యాయుల కార్యాచరణ సమితి నల్గొండకాళ అధ్వర్యాన 12 వ తేదీన ఉపాధ్యాయులు 24 గంటలపాటు నిరాహారదీక్ష చేశారు. ఈ దీక్షలో శ్రీయుతులు రమాకాంత్, చక్రపాణి, రాఘవేంద్రరావు, ఎస్. సి. టి. చారి, టి. గోపాలరావు, ఎ. యాదగిరి, వి. లక్ష్మీనరసయ్య, ఎస్. యాదగిరి పాల్గొన్నారు.

పెద్దాపురంలో సోషలిస్టు మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఫిబ్రవరి 25— పది సంవత్సరాలుగా పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ సభ్యులుగా తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులుగా. ఎంతో కాలం ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించిన శ్రీ చిల్లా అప్పారావురెడ్డి (50) ఇటీవల ఇక్కడి తమ స్వగృహంలో కాలధర్మం చెందారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, అయిదుగురు కుమార్తెలు వున్నారు.

పెద్దాపురం పట్టణ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బట్ట బాపిరాజు అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగిన శ్రీ చల్లా అప్పారావురెడ్డి సంతాప సభలో ప్రముఖ సో

వెంటనే ఆంధ్రప్రాంతం లెజిస్లేటర్ల సమావేశం

మాజీమంత్రి శ్రీ తిమ్మారెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 25 — ఆంధ్రప్రాంతం లెజిస్లేటర్లందరు సమావేశమై ప్రత్యేక రాష్ట్రంఏర్పాటుచేయవలసిందిని కేంద్రాన్ని కోరుతూ తీర్మానంచేయాలి. ఈ ఎలి ఇది వరకే చేసిస్తుంటే ఇంతమంది తనిపోవడానికి, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమైపోవడానికి ఆ స్కారం వుండేదే కాదని మాజీ రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఇక్కడకు సమీపంలోని నందికొట్కూరులో జరిగిన బహిరంగ సభలో అన్నారు.

పరిస్థితులను సరాలంలో పరిష్కరించే శక్తిగల నాయకత్వం దేశంలో లేనందుకు అయన విచారం వెలిబుచ్చారు.

ప్రజలకు కాంగ్రెసుపార్టీ, అధిష్ఠాన వర్గంపట్ల విశ్వాసంవుందని, అయితే పార్టీ కాంహరణ వ్యూహంతో ప్రజాభిమతానికి విరుద్ధంగా ఏదో నిర్ణయం చేయవలసిన ప్రయత్నిస్తున్నందుకు ప్రజలకు ఆందోళన కలుగుతున్నదని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

సమైక్య రాష్ట్రం కోసం శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవిని వదులుకొన్నారని. నామినేట్ చేయబడి ముఖ్యమంత్రిగా తయారైన శ్రీ నరసింహారావు సింహమై ప్రజలను చెండాడుతుతిని రాష్ట్రవిచ్ఛిత్తికి దారి చూపాడని అయన ఆరోపించాడు.

ఆయన విధానాల ఫలితంగా ఆంధ్ర, తెలంగాణా ప్రజలు రాష్ట్ర విభజనకు ఆందోళన సాగిస్తున్నారని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

శ్రీ నరసింహారావు మంచి వ్రాతగాడు. మంచి అనువాదకుడే అయినా అయన పరిపాలనా దక్షుడుగా కేంద్రం పొరపాటు పడిందని అయిన విమర్శించారు.

'ఇందిర' అన్న పేరు వుంటే అదొక తిట్టుగా మాత్రమే అందరు భావిస్తున్నారన్న భీతి మహిళలలో ఎక్కువమందికి వుందని, చాలామంది తమ పేర్లు మార్చుకొన్నారని అయన అన్నారు.

కడప ఎన్. జి. ఓ.ల భవనంలో నాటు బాంబులు దొరికినవన్న సంఘటన గురించి ప్రస్తావిస్తూ రాయలసీమ ప్రాంతంలో ఇటువంటి కట్టుకథ ఆరోపణలు మామూలేనని, పోలీసులు తమ శక్తియుక్తులను ఇబ్బందులలో పెట్టడానికి ఇటువంటి పనులు చేస్తూనే వుంటారని మాజీ మంత్రి అన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆంధ్రప్రాంతంలో పోటీ కాంగ్రెసుపార్టీ ఏర్పడే ప్రమాదము వుందని శ్రీ తిమ్మారెడ్డి హెచ్చరించాడు.

కానన మండలి సభ్యుడు శ్రీ రాజగోపాల నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలోవున్న సి. ఆర్. పి. పై నెలకు సుమారు రెండు కోట్ల రూపాయలు బట్టి పెడుతున్నారని అన్నారు.

ఆంధ్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాలు పనిచేయకుండా స్తంభించిపోయినాయని, ఈ ఎదిద్దుతులో ఉద్యమం విఫలమైందని అనడం తప్పని శ్రీ రాజగోపాలనాయుడు స్పష్టంచేశారు.

ఆందోళన కారణంగా ప్రజాజీవనాలను నిర్లక్ష్యంచేయడం తగదు రాష్ట్ర ప్రభుత్వాన్ని అయన హెచ్చరించారు.

సభకు కానమండలి సభ్యులు శ్రీ శేషశయనరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆందోళనవల్ల ఆంధ్రలో ఆహారధాన్యాల ధరలు పెరిగిపోయినపనడం తప్పని, దేశం మొత్తంమీదనే పెరిగినాయని అన్నారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాలను ప్రారంభించడం అవసరమని శ్రీ శేషశయనరెడ్డి పేర్కొన్నాడు.

తాలూకా భూమి తనఖా బ్యాంకి అధ్యక్షుడు శ్రీ ఎం. గిద్దారెడ్డి మాట్లాడుతూ ఎస్. జి. ఓ. ల సహకారార్థం అని చెబుతూ బస్తాకు నాలుగు రూపాయల వంతున నందికొట్కూరులో రెండు వేల బస్తాలను వ్యవసాయశాఖకు చెందిన ఒక డిమోనిస్ట్రేటర్ విక్రయించాడని. అయితే ఆ సొమ్ముసంతటిని తన పేరుతోనే స్టేట్ బ్యాంకిలోని తన ఖాతాలో జమచేసుకొన్నాడని ఆరోపించాడు.

ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళినట్టు తెలియచేశాడు.

శ్రీ బి. నరేంద్రరెడ్డి ప్రసంగించాడు. శ్రీ నారాప్ప వందన సమర్పణ గావించాడు.

శ్రీ తిమ్మారెడ్డి పత్రికలతో మాట్లాడుతూ రైతులు ఉపయోగించే విద్యుత్తుపై అంపిలు విధించడంవల్ల కలుతున్న ఇబ్బందులపై రైతుల ప్రతినిధివర్గాన్ని గవర్నర్ దగ్గరకు తీసుకొని వెడుతున్నట్టు తెలియచేశారు.

ఇతర పరిశ్రమలకంటె ఎక్కువ విద్యుత్ సరఫరా చేయవలసని రైతులు కోరేహక్కు వుందని కూడా శ్రీ తిమ్మారెడ్డి స్పష్టం చేశారు.

28 న కర్నూలులో గోష్ఠి

కర్నూలు జిల్లాపరిషత్ హాలులో 28 వ తేదీన జిల్లా కిడ్యుత్ వినియోగదారుల గోష్ఠి జరుగుతుందని, ఈ గోష్ఠికి లెజిస్లేటర్లతో సహా అందరు హాజరుకావాలని కన్వీనర్ శ్రీ ఎస్. రఘురామిరెడ్డి ప్రకటించారు.

ఈ గోష్ఠిని శ్రీ తిమ్మారెడ్డి ప్రారంభిస్తారు.

కడపలో నాటుబాంబులు

ఎన్. జి. ఓ.ల రాష్ట్ర నాయకుని వివరణ

కడప ఎన్. జి. ఓ.ల భవనాన్ని పోలీసులు స్వాధీనంచేసుకొన్న రెండు రోజులకు తరువాతనే నాటుబాంబులు దొరికినాయని. స్వాధీనంచేసుకొనినపుడు బాంబులు లేవని, ఆర్మీ భవనంలోకి ప్రవేశించిన తరువాత బాంబులు దొరికినాయని, ఆర్మీ మాత్రమే నాటు బాంబులు పెట్టిందని రాష్ట్ర ఎన్ జి ఓ.ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బి. రాజారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఉద్యోగులచే సమ్మె విరమింపచేయడానికి జిల్లా కలెక్టర్ వత్తిడిచేయడానికి, బెదిరించడానికి ఎన్నైన ఎన్నుగడ అని అయిన ఆరోపించారు.

ఇటువంటి దౌర్జన్యపూరితమైన చర్యలకు ఉపక్రమించవలదని. అధికారాన్ని దుర్వినియోగం చేయవలదని అయిన జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

కిరసనాయిలు పంపిణీ

లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తరుకు అయిదు లీటర్ల వంతున రెండువేల లీటర్ల కిరసనాయిలు పంచిపెట్టింది

శ్రీ వజినేపల్లి కృష్ణారావు మృతి

ధరణికోట కాలేజి మేనేజిమెంట్ సంతాపం

అమరావతి, ఫిబ్రవరి 25 — శ్రీ వజినేపల్లి కృష్ణారావు మృతిపట్ల రాజావానిరెడ్డి వెంకటాద్రి నాయని కళాశాల మేనేజింగ్ కమిటీ సంతాపం ప్రకటించింది.

అమరావతి, ధరణికోటలో విద్యా సంస్థల అభివృద్ధికి ఎంతగానో అయన కృషిచేసిన పితరణశీలి అని కొనియాడింది

సంపదకు స్వార్థ తనిచ్చే త్యాగగుణం అయనలో కలదని కళాశాల మేనేజింగ్ కమిటీ పేర్కొన్నది.

నిడదవోలులో నిఘాసంఘం ఏర్పాటు

ధరల పెరుగుదలను అరికట్టటానికై

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, ఫిబ్రవరి 25 — నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా అరికట్టడానికి కాంగ్రెసు, కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల సభ్యులు, విద్యార్థులతో ఒక నిఘా సంఘాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు.

శ్రీ ఎం. వి. వి. ఆంజనేయులును ఆ సంఘానికి కన్వీనరుగా ఎన్నుకొన్నారు. శ్రీయుతులు సి హెచ్. భాస్కరరావు టి. వి. తిమ్మం, ఎస్. ప్రహ్లాదరావు, కె. భాను మూర్తి, పి. సూరయ్య ఆ సంఘంలో సభ్యులుగా వుంటారు.

సమీకరణ బ్లాక్ మార్కెట్టును అరికట్టడంలో ప్రభుత్వంతో ఈ సంఘం సహకరిస్తుంది.

శ్రీ చలపతిరావు మృతికి సంతాపం

మాజీ మునిసిపల్ కమిషనర్ శ్రీ జి. చలపతిరావు స్మృతికి మునిసిపల్ సిబ్బంది. పౌరులు మునిసిపల్ ఆఫీసులో సమావేశమై శ్రద్ధాంజలి ఘటించారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. ఎస్. విప్రసాదరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ చలపతిరావు కుటుంబానికి పట్టణ పౌరులు 5 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

విజయవాడలో పికెటింగ్

కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద

విజయవాడ, ఫిబ్రవరి 25 — మొన్న ఉదయం పదిగంటల సమయంలో పటమటలంకకు చెందిన శ్రీమతి కొడె అన్నపూర్ణమ్మ నాయకత్వాన శ్రీ సమతులా పి. జుల్లెమ్మ, కె. సరస్వతమ్మ, ఎం. డి. సత్యవతి, కె వసుంధర, కె కమల, కె. శేషమ్మ పి హెచ్. పరోజిని, వి. వరలక్ష్మి బృందంవారు స్థానిక సెంట్రల్ ఎక్సైజ్ ఆఫీసు, ఇన్ కమ్‌టాక్స్ ఆఫీసుల వద్ద ప్రశాంతంగా పికెటింగ్ జరిపారు.

'అమర సేన' కేంద్ర కార్యావరణసమితి బ్యానర్‌తో కొందరు శ్రీ, పురుషులు వినాదాలతో ఊరేగింపుగా వచ్చి వీరిని కలిశారు.

మూడు సంస్థల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 25 — రాష్ట్ర కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి శివాజి, విజయవాడ విద్యార్థి కార్యావరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి హెచ్. కమలాకరరావు, కృష్ణాజిల్లా విద్యార్థి కార్యావరణ సమితి కార్యవర్గం సభ్యులు శ్రీ వై. వి. రమణారావు ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"పొగాకు రైతులు తమ పొగాకును అమ్ముకొనడానికి రహదారి ధారాలు దొరకక చాల ఇబ్బంది పడుతున్నారు. వారివద్ద విల్వవున్న పొగాకు రంగు మారిపోయి సరయిన ధరలురావేమోఅని భయపడుతున్నారు. దీనికి కారణం విజయవాడలో వున్న ఎక్సైజ్ అసిస్టెంటు కలెక్టర్ కార్యాలయం పనిచేయకపోవడమే అని తెలిసినది.

ఈ ఆఫీసును సోమ, బుధ, శుక్రవారాలు రైతులకు పొగాలు మాత్రమే సరఫరా చేయడానికి ఆఫీసును తెరవడానికి అన్ని సంస్థల ఉద్యమ కార్యకర్తలు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము."

ఉచితంగా హోమియోవైద్యం

విజయవాడ, ఫిబ్రవరి 25 — కృష్ణాజిల్లా హోమియోపతి వైద్యసంఘం కార్యదర్శి డాక్టర్ పి ఆర్. సి. హెచ్. సూర్యప్రకాశరావు ఈ కిందివిధంగా తెలియచేశారు.

"ప్రత్యేకాంధ్ర రాష్ట్రోద్యమ ముఖ్య కారకులయిన విద్యార్థులకు, ప్రభుత్వోద్యోగులకు జిల్లా వివిధ ప్రాంతాలలో ప్రాక్టీసు చేస్తున్న హోమియోపతి వైద్యులు ఉదారంగా ఉచిత చికిత్స చేయవలసిన. ఇది కూడ ఉద్యమస్ఫూర్తిలో భాగం కావలదని మనవిచేస్తున్నాను."

దేశంలోని అందరు విద్యార్థులకు విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 25 — విద్యార్థి నాయకులు శ్రీ చలపాని నరేంద్ర ఈ కింది విధంగా తెలియచేశారు.

"ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతుగా ఒకరోజు తరగతులను బహిష్కరించవలసిందిగా దేశంలోని ఇన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆంధ్రలో జరుగుతున్న ఘాస్తవ విషయాలను పేకరించి, ఆయా విశ్వవిద్యాలయాల విద్యార్థులకు తెలిపి ఆంధ్రోద్యమం పట్ల తమ సానుభూతిని వ్యక్తపరచవలసిందిగా విద్యార్థి నాయకులను కోరుతున్నాను.

ఆంధ్రోద్యమం పట్ల వివిధ ప్రాంతాలలోని అభిప్రాయాలను ఆయా విశ్వవిద్యాలయాల నాయకులు తెలుసుకోగలరని ఆశిస్తున్నాను".

అధ్యాపకులకు విజ్ఞప్తి

విజయవాడ ఫిబ్రవరి 25 — గుంటూరు పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ విద్యార్థి ప్రతినిధి. విజయవాడ విద్యార్థి యువజన పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. అచ్యుతరామారావు ఈ కిందివిధంగా తెలియచేశారు:

"ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం నాయకులు శ్రీ నరసింహారావు విద్యార్థులు కళాశాలలకు హాజరయితే తాము బోధనకు సిద్ధంగా వున్నామని ప్రకటించడం విచారకరం.

విద్యార్థులు అకుంఠితమైన దీక్షతో ప్రత్యేక రాష్ట్రం కోసం కృషిచేస్తున్నారని. వీరు ప్రత్యేక రాష్ట్రం వచ్చేవరకు తమ దీక్ష విడువరని కనుక ప్రత్యేక రాష్ట్ర అవతరణ పిదప మాత్రమే వారు కళాశాలకు వెళ్ళగలరని స్పష్టీకరిస్తున్నాను."

అరెస్టులకు శ్రీ శిష్టు భరతశాస్త్రి నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 25 — స్థానిక ప్రముఖ ఇన్‌కంటాక్స్ ప్రాక్టీషనర్ శ్రీ శ్రీష్టు భరతశాస్త్రి ఈ కిందివిధంగా తెలియచేశారు:

"ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమనాయకులతో సంప్రతింపులు జరపడానికి కేంద్ర నాయకులు ప్రయత్నిస్తున్న ప్రస్తుత సమయంలో శాంతిని కాపాడవలసిన ప్రభుత్వం విజయవాడలోని నాయకులు శ్రీయుతులు బాయన అప్పారావు, గొట్టిపాటి మునిశీ మోహన్, వీరమాదనేని సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎ. వి. ఎల్. నరసింహారావు, కొర్లి రాఘవేంద్రరావు మొదలయినవారిని అరెస్టు చేయడం విచారకరం.

ఇట్టివర్యులు సమస్య పరిష్కారానికి ఏ మాత్రం ఉపకరించకపోగా కేంద్ర నాయకులు తలపెట్టిన సంప్రతింపులకే విఘాతం కలిగే ప్రమాదం వున్నది.

అధికారులు ఈ నాయకులను వెంటనే విడుదల చేయవలసినదిగా కోరుతున్నాం.

నాయకులు ప్రభుత్వ విరుద్ధంగా వున్నంతకాలం సంప్రతింపులకు ఢిల్లీ వెళ్ళడం వాంఛనీయం కాదని రాష్ట్ర ఉద్యమ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను."



నూజివీడులో "జై ఆంధ్ర" ఉచిత వైద్యశాల నడుపుతున్న డాక్టర్లు, కార్యావరణ సమితి సభ్యులు

"సమ్మె విరమించగలమని మేము ఎన్నడూ అనలేదు"

ఆలిండియా రేడియో వార్తలను ఖండిస్తూ పార్వతీపురం ఎన్. జి. ఓ. ల ప్రకటన

పార్వతీపురం, ఫిబ్రవరి 25 — సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లకు 28 వ తేదీలోగా స్థానికులు 50 వేల రూపాయలమేరకుముందు సమకూర్చకపోతే సమ్మె విరమించగలమని పార్వతీపురం ఎన్. జి. ఓ. లు చెప్పినట్టు మొన్న ఆలిండియా రేడియో ప్రాంతీయ వార్తలలో ప్రసారం చేసిన వార్తలను జై ఆంధ్ర కార్యావరణ సంఘం అధ్యక్షుడు, పార్వతీపురం ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుడు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు.

ఈ వార్త పరిశీలనదో కాదో మరొక సారి పరిశీలించవలసిందిగా వారు నవాలు చేశారు.

ఆ వార్త పూర్తిగా అబద్ధమని, కేవలం వట్టి కట్టుకథ మాత్రమేనని. అందువల్ల అట్టి అబద్ధమేదం ఇవ్వడం జరగరాదని ఆలిండియా ఒక సవరణ ప్రకటించాలని వారు కోరారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల కార్యావరణ సంఘం అదేశాల మేరకు పార్వతీపురం ఎన్. జి. ఓ. లు సమ్మె కొనసాగించగలరని కూడా వారు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

ఇచ్ఛాపురంనుంచి తెలంగాణాకు సైకిల్‌పై యాత్ర

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 — మొన్న ఇచ్ఛాపురంనుంచి ఒకరు సైకిల్‌పై తెలంగాణాకు యాత్ర ప్రారంభించారని ఇచ్ఛాపురం సంయుక్త కార్యావరణ సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. వి. భట్ తెలియజేస్తున్నారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగులు ఇప్పుడు సమ్మెనుంచి విరమించడం అనుచితమని, అలా చేసేవారిని ప్రజలు మోసగాళ్ళుగా పరిగణించగలరని ఆంధ్ర వీరసేన సహాయ కార్యదర్శి శ్రీ పి. రాంబాబు హెచ్చరించాడు. రాష్ట్ర విభజన మినహా మరేదీ ప్రజలను సంతృప్తిపరచజాలదని అయిన చెప్పాడు.

కేంద్రంతో చర్చలు జరపడానికి ఏ రాజకీయ నాయకుడైనా తిరిగి యత్నించిన పక్షంలో అతనిని ప్రజలు క్షమించిన చరిత్ర క్షమించదోదని అయిన హెచ్చరించారు.

కేంద్రం వెంటనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ రాంబాబు విజ్ఞప్తిచేశారు.

కవిటిలో రిలే నిరాహారదీక్షలు

కవిటి రిలే నిరాహారదీక్ష శిబిరంలో 1972 నవంబర్ 20 వ తేదీనుంచి నిరాహారదీక్షలు జరుగుతున్నట్టు కవిటి సంయుక్త కార్యావరణ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. బాలయ్య తెలియజేస్తున్నాడు.

ఫిబ్రవరి 23 వ తేదీన ఈ కిందివారు నిరాహారదీక్షలో పాల్గొన్నారు : శ్రీయుతులు ఎన్. జి కృష్ణ, పి. నీలాచలం, ఎ. రఘునాదరావు, బి. కోదండరావు.

ఎన్. జి. ఓ.లకు ఋణసహాయం చేయడానికి సంయుక్త కార్యావరణ సంఘం ఈ కిందివారినుంచి విరాళాలు సేకరించింది: శ్రీ, బెండలం సీతారామమూర్తి (కమిటి సర్పంచ్) 5,000 రూపాయలు, శ్రీ పి. బాలయ్య (సంయుక్త కార్యావరణ సమితి అధ్యక్షుడు) 500 రూపాయలు, శ్రీ వి. అపాటి, 210 రూపాయలు, శ్రీ ఎన్. గోపాలకృష్ణ 200 రూపాయలు, శ్రీ తాపుల బలరామ 200 రూపాయలు. ఈ సొమ్మును ఉద్యోగులకు శ్రీ బి. సీతారామమూర్తిను పంపిణీచేశారు.

'లెజిస్లేటర్లు జీతాలు తీసుకోనరాదు"

శ్రీకాకుళం సభలో శ్రీ ఎస్. అప్పారావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 25 — గత మూడు నెలలుగా జీతాలు తీసుకొనకుండా ప్రత్యేక ఆంధ్ర ఆందోళనలో భాగంగా సమ్మె చేస్తున్న ఎల్. జి. ఓ.లపట్ల సానుభూతిగా లెజిస్లేటర్లు జీతాలు తీసుకోనరాదని మొన్న ఇక్కడ యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. అప్పారావు సూచించారు.

యువజన కాంగ్రెసు అధ్యక్షుడు మొన్న

మార్చి పదివరకు టీచర్ల సమ్మె

కృష్ణాజిల్లా గిల్డ్ ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 25 — కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డు అధ్యక్షులు శ్రీ కె. మంగళగిరి కాన్త, ఉపాధ్యక్షులు శ్రీ టి. అప్పారావర్మ, శ్రీ టి. భాస్కరరావు సేరొక సంయుక్త ప్రకటనచేస్తూ ఈ కింది విధంగా తెలియచేశారు :

"ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీ విజయవాడ, ఒంగోలు సమావేశాల విజ్ఞప్తి సనుసరించి వివిధ జిల్లాలలో ఉపాధ్యాయులు సమ్మెను కొనసాగిస్తున్నారు.

పాఠశాలలను తెరచిన మరుసటి రోజు నుంచి సమ్మె కొనసాగించవలసినదిగా రాష్ట్ర టీచర్స్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి సనుసరించి కృష్ణాజిల్లాలో పి ఎలిమెంటరీ, హైస్కూలు, కాలేజీ టీచర్స్ అందరు ఈ నెల 27 వ తేదీనుంచే సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నారు.

వచ్చేనెల పదవ తేదీవరకు సమ్మెను కొనసాగించవలసినదిగా కోరారు.

విద్యాసంవత్సరం రద్దుకాకుండా వెంటనే ప్రభుత్వం రాష్ట్ర పిటిషనకు పూను కోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

కేరళ, హరియానా టీచర్స్ చేస్తున్న సమ్మెకు మద్దతును ప్రకటిస్తూ, వారి పై ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండను ఖండిస్తూ వీరు మరొక ప్రకటన చేశారు.

హరియానా, కేరళ టీచర్లకు మద్దతు

విజయవాడ, ఫిబ్రవరి 25 — ఆంధ్రా టీచర్స్ యాక్షన్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. ప్రభాకరరావు, కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డు అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కె. మంగళగిరి కాన్త, శ్రీ కానూరు చంద్రశేఖరరావు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ కేరళలో ఎన్ జి ఓ. లతో పాటు టీచర్స్ అయిన వేతన స్కేళ్ళ సమీక్షణ, సమీకరణ చేయవలసిని, వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు తమ మద్దతు ప్రకటించారు.

విజయనగరంలో జై ఆంధ్ర గానకచేరి

విజయనగరం, ఫిబ్రవరి 25 — స్థానిక కార్యావరణ సమితి ఆధ్వర్యాన గురువారాత్రి ఇక్కడ శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీమతి జె అన్నపూర్ణ బృందం వారు జై ఆంధ్ర గానకచేరి చేశారు.

ఈ కార్యక్రమానికి కార్యావరణ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. ప్రకాశరావు అధ్యక్షత వహిస్తూ, ప్రత్యేక రాష్ట్రోద్యమం లో అధిక సంఖ్యలో పాల్గొని, ఉద్యమాన్ని జయప్రదం చేయాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు.

కానసభ్యులుకూడా తమ పదవులకు రాజీనామా ఇచ్చి ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్‌లు జరపాలని వారిని కోరారు.

విజయనగరం ఎన్. జి. ఓ. ల ప్రకటన

విజయనగరం ఎన్. జి. ఓ. లు సమ్మె కొనసాగించాలా లేక విరమించాలా అన్న విషయమై ఆలోచిస్తున్నట్టు మొన్న ఆలిండియా రేడియో ప్రాంతీయ వార్తలలో చెప్పిన వివరాలు పూర్తి అబద్ధమని. శ్రీ బి. వి. రామకృష్ణారావు సమ్మెను విరమించాలని కోరేవరకు సమ్మె కొనసాగించాలని దృఢ సంకల్పంతో వున్నట్టు విజయనగరం ఎన్. జి. ఓ. ల సంఘం కార్యదర్శి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.



చీరాల పోలీసు స్టేషన్ ఎదుట పికెటింగ్

—స్త్రీలతోసహా 110 మంది అరెస్టు

చీరాల, ఫిబ్రవరి 25 — 50 మంది స్త్రీలతోసహా 110 మంది కారంచేడునుంచి ఇక్కడికివచ్చి, విషధాన్యాలను ధిక్కరించి పోలీసు స్టేషన్ ఎదుట పికెటింగ్ జరిపినందుకు వారిని పోలీసులు అరెస్టుచేశారు. పికెట్లలో పెక్కుమంది బాలికలు కూడా వున్నారు.

వేదుళ్ళపల్లిలో అయిదుగురి అరెస్టు

144 వ సెక్షన్‌ను ధిక్కరించి పోలీసు స్టేషన్ ఎదుట పికెటింగ్ జరిపినందుకు వేదుళ్ళపల్లి పోలీసులు మొన్న అయిదుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి

చీరాల ఫిబ్రవరి 25 — చేనేత కార్మికుల దయనీయ స్థితిగతులను గురించి రాష్ట్ర పతి ప్రసంగంలో పేర్కొనక పోవడం దురదృష్టకరమని అభిలాషిత చేనేత కార్మికుల కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య మొన్న ఇక్కడి విలేకరులతో మాటాడుతూ చెప్పాడు.

ధరలు అపరిమితంగా పెరిగిపోయి చేనేత కార్మికులు అనేక దురవస్థలకు లోనవుతున్నారని. ప్రభుత్వం తన బెస్ట్‌సైల్ పథకాన్ని పునర్విమర్శ చేసుకొని, చేనేత కార్మికులకు లాభదాయకమైన వాగ్దానాలను కార్యరూపంలో పెట్టగలదన్న ఆశాభావాన్ని అయిన వెల్లడించారు.

శ్రీ యాదవ్ ప్రకటనపై విమర్శ

ప్రత్యేకాంధ్రోద్యమాన్ని స్వార్థపరులు, దూర్యాములు నిర్వహిస్తున్నారని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ చేసిన ప్రకటనను విమర్శిస్తూ, అఖిల భారతీయ రైతుల మహాసంఘం అధ్యక్షుడు, డి సి సి. సభ్యుడు అయిన శ్రీ వేమవరపు వేంకటేశ్వరరావు. మాజీ పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వై. ఆర్. కె రెడ్డి అటువంటి ప్రకటనలు ఆ ప్రాంత కాంగ్రెసు తుడిచిపెట్టుకొనిపోవడానికి హెచ్చరించారు.

విజయనగరం ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

విజయనగరం, ఫిబ్రవరి 25 — లక్ష రూపాయల వ్యయంతో ఇక్కడ నిర్మించబడిన రామాలయంలో మొన్న విగ్రహ ప్రతిష్ఠ జరిగింది.

ప్రత్యేకాంధ్ర కోసం ఇరువురు యువకుల ఆమరణ దీక్ష

రాజమండ్రిలో ప్రారంభం

రాజమండ్రి, ఫిబ్రవరి 25 — జై ఆంధ్రా పోరమ్ ఆధ్వర్యంలో ఇక్కడి గాంధీపురంకు చెందిన యువకులు శ్రీయుతులు చీరాల గంగాధరం, కె. రాధారామ్ ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోసం నిన్నటి నుంచి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఆంధ్రసేన నాయకుని అరెస్టు

స్థానిక ఆంధ్రసేన అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. లెయుడు, శ్రీ గ్రంథి వారాయణరావులను 143, 324 సెక్షన్ల కింద. ఐ. పి. సి. 188 కింద రాజమండ్రి పోలీసులు అరెస్టుచేశారు.

మండపేటలో ముగ్గురు ఆంధ్రసేన నాయకుల అరెస్టు

ఆంధ్రసేన జిల్లాశాఖ కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వేగుళ్ళ రామస్వామి, వల్లూరి లక్ష్మీనారాయణ, ఆంధ్ర శ్రీ కృష్ణారావులను తూర్పు గోదావరిజిల్లా, మండపేటలో, నిన్న తెల్లవారుఝామున అంతరంగిక భద్రతా చట్టంకింద పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ నాంచారయ్య కుటుంబానికి కె. ఎన్. సి. లితో వర్కర్సు విరాళం

విజయవాడ, ఫిబ్రవరి 25 — జై ఆంధ్ర కార్యావరణ సమితి, లార్ బహదూర్ శాస్త్రి యూత్ సొసైటీ వారి ఆధ్వర్యాన విజయవాడ శ్రీనగర్‌లో జరిగిన బహిరంగసభలో కె ఎన్. సి. లితో వర్కర్సు యూనియన్ వారు వారి ఒకరోజుజీతం 40.00 రూపాయలను 21 వ తేదీన పోలీసు కాల్పులలో మరణించిన శ్రీ నాంచారయ్య తండ్రికి అందించారు. ఈ సందర్భమున విజయవాడలోని అన్ని లితో వర్కర్సు యూనియన్‌లవారు వారి శక్తికొలది పోలీసు కాల్పులలో మరణించిన అమర వీరుల కుటుంబాలకు సహాయం చేయాలని కె. ఎన్. సి. లితో వర్కర్సు తరపున ఎమ్. వాకలరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

"లక్ష్య సిద్ధివరకు ఆంధ్ర సేన విశ్రమించబోదు"

నెక్కంటి, యలంగాజుల ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 25— ఆంధ్రసేన నాయకులు శ్రీ నెక్కంటి వెంకట్రావు, శ్రీ కె. ఎస్. యల్లంరాజు ఇలా ప్రకటిస్తున్నారు

"ఆంధ్రులకోసం, ఆంధ్రుల ఆశయం, ప్రత్యేక రాష్ట్ర కోసం కొంతమంది విస్వార్థపరుల కలయిక ఆంధ్రసేన. ఏ పార్టీకి సంబంధంలేకుండా విద్యార్థులు, డాక్టర్లు, ప్లీడ్లు, ఎన్. జి. ఓలు ఏడు పుటున్న ఈ ఉద్యమాన్ని నడిపించడంకోసమే కంకణం కట్టుకున్న సేనయే ఆంధ్రసేన. ఈ ఆంధ్రసేన పై అందరి మన్ననలతో రోజు రోజుకు విస్తృతమవుతున్న ఈ ఆంధ్రసేన ఇకముందుకూడా నడుస్తుంది. మా నాయకుల్ని విర్దాక్షిణ్యంగా, నంపు విద్రోహులు కిందూమీదులవ్వనచేసినూటుడ్డుడిగా అరెస్టులు చేసి ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం కుతంత్రాలు పన్నుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలి ఒక్కొక్క నాయకుని అరెస్టుకి ప్రత్యామ్నాయంగా వందమంది చొప్పున కార్యకర్తలుగా మా సేనలో చేరడానికి వస్తున్న ప్రజలకు మా అభివందనాలు.

"నమీవ్యామోహంతో పార్టీలకు కట్టుబడి, ముందు గొయ్యి వెనుక నుయ్యిఅయి, ఏమి చెయ్యడానికి తోచక సందిగ్ధావస్థలో పడి కొట్టుకొంటున్న మన పెద్దలను ఒకమాట అడగండి మన పూజ్య బాపూజీ ప్రజలకోసం ప్రజలలో ఒకడిగా జీవించాడు. కాను నడిచాడు. ప్రజలను తనవెంట నడిపించుకొని వెళ్ళాడు. ఎద్దే తేప్రజలక్షుబ్ధం చాడో దాన్ని తను ముందు ఆతరించాడు అదేవిధంగా మన పెద్దల్ని ఎవరి విమోచక వర్గాలలోకి వారువెళ్ళి ఎ పి కెటింగ్ జరిగిన, ఎ ఫేవర్లు జరిగినా కాదుపుండి నడిపించమని - కోరండి. అనిదంగా నడిపించినవారినే మీరునమ్మండి లేదంటే స్టేటిమీక చెప్పి తప్పుకునేవారిని నమ్మకండి.

"అప్పుడే ఈ ఉద్యమం ముందుకు నడిచి, మన అన్నదుల ఆశయం నెరవేరుతుంది. ఎన్. జి. ఓ ల పేరుతో ధనూర్భుచేసి తమ జేబులు నింపుకుంటున్న స్వలాభపరులను ఒక కంట కనిపెట్టండి.

"ఎన్ని కష్టనష్టాలు వాటిల్లినను 12 జిల్లాలలోను ఆంధ్రసేన తమ కర్తవ్యాలనూ నిర్వర్తిస్తూ ఈ ఉద్యమాన్ని ఇకముందు కూడా నడిపిస్తుందని తెలియజేస్తున్నాము. ఆంధ్రులకు వెన్నుపోటు పొడిచే పోలీసు ఆఫీసర్ల ఉర్కలకు ఆంధ్రసేన ఇండిస్తున్నది ప్రత్యేక రాష్ట్రం రాక తప్పదు అది వచ్చినవాడు మన ప్రజల ముందు నేరస్థులుగా పోలీసులు నిలబడవలసి వస్తుంది. అప్పుడు అనేక కష్టనష్టాలకు గురిఅయిన ఈ ప్రజలు వారిని క్షమించరని హెచ్చరిస్తున్నాము."

ఒరిస్సాలో ఇటీవల అల్లర్లకు కారణం ఉత్కళ కాంగ్రెసు నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ కారణమని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యాదవ్ చేసిన ఆరోపణను శ్రీ హరేకృష్ణ మహతాబ్ ఖండించినట్లు యునైటెడ్ ప్రెస్ వార్త.

ధరలు తగ్గించడానికి నంద్యాల వర్తకుల హామీ

నంద్యాల ఫిబ్రవరి 25— ధరలను తగ్గించడానికి, ఎరువులతోసహా అన్ని విధ్యా వసర వస్తువుల ధరలను నిర్ణయించబడిన ధరలకే విక్రయించడానికి స్థానిక వ్యాపారస్థులు హామీఇచ్చారు.

సరకులు ప్రజలకు న్యాయంగా పంపిణీ చేయడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందని, సరకుల ధరల ఎట్టికను దుకాణాల ముందు వుంచాలని పబ్లికలెక్టర్ అదేశించగా వ్యాపారస్తులు అలా హామీఇచ్చారు

ఆ దేశాలను ఉల్లంఘించినవారిపై ఇండియా రక్షణ చట్టంక్రింద శిక్షించడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు.

ధరలను పెంచడానికి ప్రస్తుత ఆందోళనను అవకాశగా తీసుకొనరాదని సబ్-కలెక్టర్ వ్యాపారస్తులను హెచ్చరించారు.

సరకులను మొదట స్థానిక మార్కెట్టుకు విడుదలచేయవలసిందని. అటు తదుపరనే బయటి ప్రాంతాలకు సప్లయిచేయవలెనని ఈ విధంగా ధరలను అదుపులో వుంచవచ్చని వ్యాపారస్థులు తెలియజేశారు.

ప్రాథమికోపాధ్యాయుల విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 25—

గుంటూరు జిల్లాలో ప్రాథమికోపాధ్యాయులు మార్చి 10వ తేదీ వరకు సమ్మె కొనసాగించాలని మొన్న జరిగిన గుంటూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. ప్రమ్మెను జయప్రదం చేయవలసినదిగా జిల్లా కార్యదర్శి శ్రీ పిడుగు కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీ ఎ ఎస్. మల్లికార్జునరావు ప్రకటిస్తున్నారు. శ్రీ మన్నవ గిరిధరరావు ఎం. ఎల్. సి. సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఉద్యమాన్ని శాంతియుతంగా నిర్వహించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

గన్నవరంలో ఎన్. జి. ఓ. మృతి

గన్నవరం, ఫిబ్రవరి 25— ప్రత్యేకాంధ్ర ఉద్యమసమ్మెలో పాల్గొంటున్న కేసరపల్లి విలేజి డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ జక్కం నాగేశ్వరరావుమొన్న ఆదివారం ఇక్కడిమృతి చెందారు.

వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. భార్య కీడు వీరి భార్య శ్రీమతి కె ఎల్. కాంతమ్మ రాయనగర్ స్కూలులో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు.

ఆసిస్టాన్ శ్రీ చక్రధరరావు, అనేక మంది ఉద్యోగులు, ప్రజలు వీరి భౌతిక కాయాన్ని సందర్శించి సంతాపం వెలిబుచ్చారు.

గన్నవరం విమానం సర్వీస్ ప్రారంభం

గన్నవరం, ఫిబ్రవరి 25— ఫిబ్రవరి 1వ తేదినుంచి మార్చబడిన వేళల ప్రకారం గన్నవరం విమానాశ్రయానికి నిన్నటినుంచి విమానాలు వస్తున్నాయి.

కిట్టుపిట్టమైన పోలీస్ బందోబస్తు విమానాశ్రయంవద్ద ఏర్పాటుచేశారు.

అధ్యాపకుల విజ్ఞప్తికి విద్యార్థుల తిరస్కృతి

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేవరకు సమ్మె కొనసాగించగలమని స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 25— విద్యార్థులు సమ్మె విరమించి తరగతులకు హాజరు కావలసిందిగా ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి నాయకత్వాన ఆంధ్ర యూనివర్సిటీ అధ్యాపకులు చేసిన విజ్ఞప్తికి ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విద్యార్థి నాయకులు తమ విరసన తెలియజేశారు.

ప్రస్తుత సమయంలో వైస్‌ఛాన్సలర్ లేదా అధ్యాపకులు ఎట్టి విజ్ఞప్తులు చేసినా దాని ప్రభావం విద్యార్థులపై వుండబోదని, ప్రత్యేక ఆంధ్ర సాధించేవరకు ఉద్యమం కొనసాగించాలని విద్యార్థులు దృఢసంకల్పంతో వున్నారని వారు ఆంధ్ర యూనివర్సిటీ అధికారులకు స్పష్టంచేశారు.

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థి నాయకులు నిన్న ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, విద్యార్థి సంక్షేమ శాఖ డీన్‌తోను రెండు గంటలపాటు చర్చలు జరిపారు.

వీరు విద్యా సంవత్సరం, ప్రత్యేక ఆంధ్ర ఆందోళన సందర్భంగా ఉత్పన్నమైన ఇతర సమస్యల గురించి యూనివర్సిటీ అధికారులతో చర్చించారు.

విద్యాసంవత్సరం వృధాకాకుండా తగు చర్యలు గైకొనగలమని యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు హామీఇచ్చారు.

"ఇంటర్మీడియెట్ బోర్డును రద్దుచేయాలి"

ఇంటర్మీడియెట్ ఎగ్జామినేషన్స్ బోర్డును రద్దుచేయాలని, ఇంటర్మీడియెట్ పరీక్షలను యూనివర్సిటీ నిర్వహించాలని విద్యార్థి నాయకులు కోరారు.

అధ్యాపకులకు కృతజ్ఞత

ఆందోళనవల్ల సానుభూతి చూపుతున్నందుకు ఆంధ్ర, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ అధ్యాపకులను కృతజ్ఞత తెలుపుతూ రెండు యూనివర్సిటీల అధ్యాపకులు ఆందోళనలో చేరాలని విద్యార్థి నాయకులు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు విజ్ఞప్తి

రాజకీయ నాయకుల దుష్ట ఎన్నుగడల వల్లగాని, ప్రమిత్వి దమననీతి ఉర్కలవల్లగాని నిరుత్సాహపడరాదని, లక్ష్యాన్ని సాధించే వరకు సమైక్యంగా వుండాలని విద్యార్థులకు, యువకులకు విద్యార్థి నాయకులు విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా యువకులకు విజ్ఞప్తి

ఇకముందు కృష్ణాజిల్లాలో ఆర్. టి. సి. బస్సులు తిరగకుండా నిరోధించాలని కృష్ణా జిల్లా విద్యార్థులకు, యువకులకు ఈ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ చర్చలలో పాల్గొన్న విద్యార్థి నాయకుల పేర్లు : శ్రీయుతులు కె ఆగస్టిన్, బి. శశిధరరెడ్డి, ఒ. వి. సత్యమూర్తి, జి. వి. విజయకుమార్, కె పురుషోత్తం, కె. కృష్ణ, వి ఈశ్వరరావు, ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు.

అన్ని వస్తువుల ధరలు పెరుగుదలకు నిరసనగా కాఫీ, భోజన హోటళ్ళను మూసివేయాలని విశాఖపట్నం హోటల్ యజమానుల సంఘం నిన్న శ్రీ కె. వి. కామేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై నిర్ణయించింది.

మహిళల రిలే నిరాహారదీక్ష

మహిళల నాయకత్వాన వారం రోజులపాటు సామూహిక రిలే నిరాహారదీక్షను నిన్నటినుంచి ప్రారంభించారు. నిన్న నిరాహారదీక్షలో శ్రీమతి ఎ. లీలావతితో సహా 19 మంది స్త్రీలు, బాలికలు పాల్గొన్నారు.

మంథనిలో కోర్టుపై జై తెలంగాణా జెండా ఆవిష్కరణ

మంథని, ఫిబ్రవరి 25— బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఒ. సత్యనారాయణరావు ఇక్కడి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుపై తెలంగాణా పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు శ్రీరాములు, ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎం. విశ్వనాథం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఋణ సహకార సంస్థ

1972-73 సంవత్సరాంతానికి మంథని ప్రభుత్వోన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఋణ సహకార సంస్థ నూతన కార్యవర్గం వివరాలు :

అధ్యక్షుడు : శ్రీ ఆర్. మహదేవ్, ఉపాధ్యక్షుడు : శ్రీ వై. భయంకర్‌రావు, కార్యదర్శి : శ్రీ జి. గణపతి, మేనేజింగ్ డైరెక్టర్లు : శ్రీయుతులు జి. లక్ష్మీరాజం, వై. నారాయణ, జి. రాజా లక్ష్మణరావు, ఎస్. సూరయ్య, ఎ. నరహరి.

భద్రాచలం ఫారెస్టు డివిజన్లలో అమ్మకాలువాయిదా

ప్రత్యేకాంధ్రవాదులు కల్పించుకున్న దృష్ట్యా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, ఫిబ్రవరి 25— స్థానిక ఆంధ్రసేన, యువజన కార్యాచరణ సంఘం, తదితర అనుబంధ సంస్థలు కల్పించుకొనడంవల్ల భద్రాచలం ఉత్తర, దక్షిణ మండలాలు రెండింటిలోను కలప, ఆటవీ అమ్మకాలు వాయిదా వేయవలసి వచ్చింది.

తమలపాకుల వ్యాపారం మెరుగుదల

విజయవాడ, ఫిబ్రవరి 25— రైళ్ళ ద్వారా ఎగుమతులు జరుగకపోయినా లారీ రవాణాలు జరుగుతున్నందువల్ల తమలపాకుల వ్యాపారం సాధారణ పరిస్థితికి చేరింది.

రోజుకు అయిదారు లారీలు ఉత్తరదేశానికి రవాణా అవుతున్నాయి.

కనీసం లారీలు అయినా తిరుగుతున్నందుకు తమలపాకుల వ్యాపారస్థులు సంతోషిస్తున్నారు.

"వ్యవసాయపనులకు విద్యుత్ సరఫరా కోటా పెంచాలి"

ప్రభుత్వానికి శ్రీ యడ్లపాటి ప్రభృతుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, ఫిబ్రవరి 25— రోజుకు నాలుగు గంటలు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనే నిర్ణయం చాలా ప్రమాదకరమని, అందువల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోవడమేకాకుండా ప్రత్తి, చెరకువంటి వాణిజ్య పంటలుకూడా దెబ్బతింటాయని శాసనసభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకటరావు, శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య, ఆంధ్ర గ్రామీణ ప్రజాసమాఖ్య ప్రధాని కార్యదర్శి శ్రీ డి. నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర ఆర్థికంగా ఎంతో సంక్షోభంలో వుండగా, ఇది పరిశ్రమ క్లిష్టతరం చేస్తుందని వారు హెచ్చరించారు.

రోజుకు విద్యుత్ సరఫరాను కనీసం 16 గంటలకు పెంచాలని విజ్ఞప్తిచేస్తూ వ్యవసాయ సంబంధమైన వాటికి కొరుండా ఉత్పత్తికి సంబంధించినవాటికి విద్యుత్ సరఫరాను తగ్గించవచ్చునని వారు ప్రభుత్వానికి సూచించారు.

'అరెస్టు చేసినవారిని హింసిస్తున్నారు'

"ఆంధ్రసేన" ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 25— "ఆంధ్రసేన" అధ్యక్షులు శ్రీ మూదాల జానకిరాం, కడపజిల్లా ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి ఈ కింది విధంగా తెలియచేశారు.

"కడపజిల్లా అధికారులు, పోలీసులు 'ఆంధ్రసేన' సభ్యులపై ఏకపాత పైబరి ప్రదర్శిస్తున్నారు. లేనిపోని కేసులను బనాయించి, వారిని మానసిక, శారీరక బాధలకు గురిచేస్తున్నారు.

ప్రొద్దుటూరు 'ఆంధ్రసేన' వైస్-ప్రెసిడెంటు శ్రీ రామశర్మ, శ్రీ వీరనారాయణరెడ్డి తదితరులను అరెస్టుచేసి వారిని హింసిస్తున్నట్టు తెలుస్తున్నది.

వారిని బెయిల్‌పై వెంటనే విడుదలచేసి, అవసరమైతే చట్టరీత్యా విచారణ జరపాలి.

వారిని క్రిమినల్సుగా పరిగణిస్తే ప్రభుత్వే తీవ్రపరిణామాలకు ఎవరు బాధ్యతవహింతురని హెచ్చరిస్తున్నాం."

ఒరిస్సాలో ఇటీవల అల్లర్లకు కారణం ఉత్కళ కాంగ్రెసు నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ కారణమని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యాదవ్ చేసిన ఆరోపణను శ్రీ హరేకృష్ణ మహతాబ్ ఖండించినట్లు యునైటెడ్ ప్రెస్ వార్త.

మేము పొగాకు పండించే రైతులము కాకపోయినా, సరిఅయిన ఉత్పత్తి పద్ధతులను ఎందుకు అభివృద్ధి చేస్తున్నాం?

మేము పొగాకు పండించం. కాని, ఆధునిక పద్ధతులలో పొగాకు పంటను నిర్వహించుటకు కావలసినదంతా చేస్తాం. ఎందుకు?

పొగాకు ప్రాముఖ్యమైన వాణిజ్య పంట. రైతులు దీనిని శాస్త్రీయంగా ఎట్లు నిర్వహించాలని తెలుసుకోగోర్తారు. వారికి తెలియజేయటం, తెలిసినవారి ప్రథమ కర్తవ్యం. మేము అదే చేస్తున్నాం. మేము పంట తీరును బట్టి, నేలను బట్టి, వర్షపాతమును బట్టి, వివిధ ప్రాంతములకు అనుగుణంగా, పొగాకు పంట ఉత్పత్తి చేసే సరియైన పద్ధతులను రూపొందించాం. ఫలితం? రైతుకు రసాయనిక ఎరువు భూమికి ఏ విధంగా వేయాలో, ఆరోగ్యకరమైన నారును ఎట్లు పొందాలో తెలుసు. సరియైన నారు మళ్ళను పెంచటం, సరిగా మొక్క నాటటం, కలుపు తీయటం, తల కొట్టటం, ఆకు రెలచటం, సరియైన పద్ధతులలో మందె వేయటం వలన కలిగే లాభములు ఏమిటో, రైతు అవగాహన చేసుకోగలుగుతున్నాడు. ఎన్ని ఎకరాల పంటకు, బారనుల కోసం, ఎంత స్థలము కావాలో, ఏ విధంగా పంట మార్పిడి చేయాలో, అతనికి తెలుసు.

(ఇటువంటి తర్ఫీదూ, దృక్పథమే, ఇతనిని దేశములో ప్రముఖ ప్రగతిశీలురైన రైతులలో ఒకనిగా చేస్తోంది.) అతనికి సలహా కావలసినప్పుడు, ఇవ్వటానికి, తెలిసినవారెవరైనా అవసరం.

ఐ ఎల్ టి డి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

ఐ ఎల్ టి డి— పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము.

U-IL-C-7 TL

మీ చెల్లింపులకు గుర్తుగా చెక్కులనే వాడండి.
మీ చెల్లింపులు చెక్కుల ద్వారా చేయండి.



సంతానం కమిటీకి శ్రీ ప్రగడ కోటయ్య సూచనలు

మద్రాసు, ఫిబ్రవరి 25 — దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రు లందరూ కలిసి సమావేశం జరిపి, చేసేత పరిశ్రమకు సంబంధించిన సమస్యలను జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో సంయుక్తంగా లేవనెత్తాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య, తమిళనాడు ప్రభుత్వం చేనేత పరిశ్రమలపై నియమించిన సంతానం కమిటీకి సూచించారు.

బర్చలకై ఈ సంఘం శ్రీ కోటయ్యను ఆహ్వానించింది. ఈ నెలాఖరులోగా ఈ సంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసి వుంది.

ఇటీవలి చేనేత కార్మికులకు నిరవధికంగా ఉపాధి సౌకర్యాలు, న్యాయమైన వేతనాలు లభించేలాగున కేంద్రం వెంటనే ఒక విధానాన్ని రూపొందించవలసిన అవసరాన్ని గురించి ముఖ్యమంత్రులు నచ్చచెప్పాలని శ్రీ కోటయ్య కడచిన గురువారంనాడు ఈ సంఘంతో చెప్పారు.

88 వ రోజు

మమతాప్రొడక్షన్స్ విప్లవాత్మక చిత్రం

కాలం మారింది

స్క్రిప్టు, దర్శకత్వం. కె. విశ్వనాథ్

నిర్మాతలు: వాసిరెడ్డి ప్రకాశం - బొమ్మిశెట్టి హనుమంతరావు

సంగీత దర్శకులు: లక్ష్మీకాంతమ్ - ప్యారేలాల్

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

LAKSHMI PUBS

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao